
నేటి దినపత్రిక **సూర్య**
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
అన్నమయ్య
బుధవారం | 4 మార్చి 2026
పేజీలు 8





# నో గవర్నమెంట్ రూల్స్

## ఓన్లీ సెల్ఫ్ రూల్స్

-మాకు నచ్చిందే చేస్తాం -ప్రభుత్వం నిబంధనలతో మాకు పనిలేదు,,

-నచ్చితే ప్రొసీడ్ లేదంటే రిజెక్ట్,,

- మున్సిపాలిటీలో వీఆర్వోల తీరుపై ప్రజల అసంతృప్తి,,




ఈ మున్సిపాలిటీలో సచివాలయాలలో పనిచేసే విఆర్ఓల దగ్గర ఎక్కడ ప్రభుత్వ నిబంధనలు కనిపించవు. తమకు తెలిసిందే చట్టం తాముచేసిందే న్యాయం అన్నట్లు వ్యవహరించడం, ప్రభుత్వ నిబంధనలను ఏమాత్రం పట్టించుకోకుండా ముందుకు వెళ్లడం ఇక్కడ వీఆర్వోలకు అలవాటుగా మారింది. ఇంతకీ అది ఏ మున్సిపాలిటీ అనుకుంటున్నారా అదేనండి పార్లమెంట్ కేంద్రమైన రాజంపేట మున్సిపాలిటీలో కొందరి వీఆర్వోల తీరు అంతా నా ఇష్టం అనేలా కొనసాగుతుంది.

**కడప జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ఎక్కడైనా ప్రభుత్వ నిబంధనల మేర అధికారుల వ్యవహరించాలి. కానీ రాజంపేట మున్సిపాలిటీ పరిధిలో పనిచేసే సచివాలయ వీఆర్వోలు కొందరు తమ సొంత నిబంధనలను ఏర్పాటు చేసుకుని ప్రభుత్వ నిబంధనలతో పని లేకుండా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని జోరుగా విమర్శలు వస్తున్నాయి. ఇక్కడ పరిస్థితి ఎంతలా తయారైంది అంటే ఏకంగా రాజంపేటకు బాగా సుపరిచితుడైన ఒక మాజీ ప్రజా ప్రతినిధి కుటుంబానికి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఇవ్వడానికి నానా తిప్పలు పెట్టారంటే ఇంక సామాన్యుల పరిస్థితి ఏంటో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా మిగతా 2లో




# శ్రీఅన్నపూర్ణ ఫ్యామిలీ రెస్టారెంట్ హోటల్ ప్రారంభోత్సవానికి పలువురికి ఆహ్వానం

**రాజంపేట రూరల్ మేజర్ న్యూస్:** రాజంపేట పట్టణం భువనగిరి పల్లి ఆర్చి వద్ద అధునాతన స్థాయిలో కుసులూరు హరికృష్ణ నూతనంగా ప్రారంభించబోతున్న శ్రీఅన్నపూర్ణ ఫ్యామిలీ రెస్టారెంట్ హోటల్ ప్రారంభోత్సవానికి రాజంపేట పట్టణంలో పలువురు నాయకులకు ఆహ్వానం అందించారు. రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ కు, రాజంపేట టిడిపి ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజుకు, రాజంపేట జనసేన పార్టీ ఇన్చార్జి యల్లటూరు శ్రీనివాసరాజుకు, జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి కృష్ణకు, ఆకేపాటి శ్రీనివాసరెడ్డి (మురళి)కు, నాగ సుధాకర్ రెడ్డికు, ఆంధ్రప్రదేశ్ న్యాయవృత్తిదారుల సంఘం అధ్యక్షులు బిజెపి నాయకులు తోట ధీరజ్, పుల్లంపేట నాయకులు ముద్ద బాబుల్ రెడ్డి కు, ఊటుకూరు నీటి సంఘం అధ్యక్షులు నామ హరినాథ్ కు హోటల్ ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రికలు అందజేసి ప్రారంభోత్సవానికి రావలసిందిగా కుసులూరు హరికృష్ణ కోరారు.

# యశోద హాస్పిటల్స్‌లో తక్కువ ఖర్చుతోనే అత్యాధునిక వైద్యం

-ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఎం శ్రీనివాస రెడ్డి




**కడప టౌన్, మేజర్ న్యూస్ :** కడప జిల్లా వాసులకు ప్రతి నెల ఒకటవ మంగళవారం కడప లోని యశోద మెడికల్ సెంటర్ నందు, ప్రొద్దుటూరు లతా నర్సింగ్ హోమ్‌లో అందుబాటులో ఉంటానని హైదరాబాద్ సోమాజిగూడలోని ప్రముఖ యశోద హాస్పిటల్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ మేడగం శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం నగరంలోని యశోద మెడికల్ సెంటర్‌లో రోగులను పరీక్షించి తగు వైద్య సలహాలు, సూచనలు అందజేశారు.అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను ప్రధానంగా భుజము,తుంటి,మోకాలు సంబంధించిన సమస్యలతో బాధపడే వారికి చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. భుజం,మోకాలు, తుంటికి సంబంధించిన అత్యాధునిక ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సలు సౌత్ కొరియా,ఇటలీ. దుబాయిలో శిక్షణ పొందినట్టు తెలిపారు. మిగతా 2లో

# విభిన్న ప్రతిభావంతునికి ఆదరణ కరువాయే!

- దివ్యాంగుని దీన గాథకు ప్రభుత్వ చేయూత అవసరం

- శారీరక వికలాంగుడు మానసికంగా మహాబలుడు

- అబ్దుల్ ఖాదర్ ఆదర్శ ప్రయాణం





**రాజంపేట,మేజర్ న్యూస్:** రాజంపేట పట్టణానికి సమీపంలోని మున్నూరు గ్రామానికి చెందిన దివ్యాంగుడు అబ్దుల్ ఖాదర్ జీవితం కష్టసాధ్యమైన పోరాటానికి ప్రతీకగా నిలుస్తోంది. చిన్నతనంలో పోలియో బారిన పడి రెండు కాళ్లు పనిచేయకుండా పోయినా, తన ఆత్మస్థైర్యం, పట్టుదలతో విద్యాభ్యాసాన్ని కొనసాగించి సమాజంలో ఒకమంచి గురువుగా గుర్తింపు పొందారు. శారీరికంగా వికలాంగుడే అయినా మానసికంగా మాత్రం మహాబలుడు అనిపించుకుంటున్నారు. ఎం.ఏ., బి.ఎడ్ విద్యను పూర్తిచేసిన అబ్దుల్ ఖాదర్ కంప్యూటర్ రంగంలో కూడా బీసీసీ, పిజీడిసీఏ, డిసిఏ వంటి కోర్సులు పూర్తి చేసి తన ప్రతిభను నిరూపించుకున్నారు. గత డీఎస్సీ పరీక్షలో మిగతా 2లో

# కలగా మారిన డంపింగ్ యార్డ్ ఏర్పాటు

-13 ఏళ్లు కావస్తున్నా స్థలం దొరకని వైనం

-తత్కాలికంతోనే సరి -చిత్తశుద్ధి లేని పాలకులు

**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** పారిశ్రామిక ప్రాంతమైన ఎర్రగుంట్ల పురపాలికకు డంపింగ్ యార్డ్ సౌకర్యాన్ని కల్పించడంలో అటు అధికారులు, ఇటు పాలకులు ఘోరంగా విఫలం అవుతుండడం విమర్శలకు దారితీస్తోంది. 2012లో ఎర్రగుంట్ల గ్రామపంచాయతీ నగర పంచాయతీగా రూపాంతరం చెందినప్పటికీ పారిశుద్ధ్య కార్మికులు సేకరిస్తున్న వ్యర్థాలను పారబోసేందుకు తగిన డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటు చేసేందుకు చేసిన ప్రయత్నాలన్నీ విఫలం కావడం గమనార్హం. తొలుత కడప రోడ్డు లోని జిల్లా పరిషత్తు కుంట పోరంబోకు స్థలాన్ని డంపింగ్ కోసం వినియోగించారు. అయితే ఇది పట్టణం నడిబొడ్డున ఉండటం, చుట్టూ నివాస ప్రాంతాలు ఉన్న నేపథ్యంలో వ్యర్థాలకు పెడుతున్న నిప్పు కారణంగా పొగలు వ్యాపించి తాము వ్యాధుల బారిన పడుతున్నామని మహేశ్వర్ నగర్ ప్రాంతవాసులు ఆందోళనకు దిగారు. దీంతో కడప రోడ్డు లోని సుంకేసుల దారిలో జువారి రైల్వే లైను స్థలాన్ని మిగతా 2లో



## యశోద హాస్పిటల్స్‌లో తక్కువ ఖర్చుతోనే అత్యాధునిక వైద్యం

**(మొదటి పేజీ తరువాయి)**"కార్పొరేట్ ఆసుపత్రి అనగానే సామాన్యులు ఖర్చుకు భయపడే పరిస్థితి ఉంది. కానీ యశోద హాస్పిటల్స్ ఆ భయాన్ని పోగొట్టేలా అడుగులు వేస్తోంది. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఇతర ఆసుపత్రుల కంటే అతి తక్కువ ఖర్చుతోనే అత్యాధునిక వైద్య సేవలు అందించడమే మా ప్రథమ ప్రాధాన్యత," అని డాక్టర్ శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటికే కడప ప్రాంతానికి చెందిన పలువురికి యశోద హాస్పిటల్ లో విజయవంతంగా రోబోటిక్ సర్జరీలు నిర్వహించినట్లు వివరించారు. ఎముకలు, కీళ్ల సమస్యలతో బాధపడే కడప,పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం కమలాపూర్ మండలం బయనపల్లి కి చెందిన ఓబుల్ రెడ్డి కిరణ్మయి మాట్లాడుతూ తనకు తొలుత తుంటి కీళ్ల మార్పిడి సర్జరీని డాక్టర్ శ్రీనివాసరెడ్డి విజయవంతంగా నిర్వహించారని తెలిపారు. తదుపరి ద్విచక్ర వాహనంతో వెళ్తూ కిందపడగా భుజం సర్జరీ కూడా అతి తక్కువ ఖర్చుతో చేశారన్నారు. యశోద హాస్పిటల్స్ లో వైద్యులు, వైద్య సిబ్బంది రోగుల పట్ల ఎంతో ఆప్యాయతగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఈ సమావేశంలో హైదరాబాద్ యశోద హాస్పిటల్ మార్కెటింగ్ సీనియర్ మేనేజర్ సి.శ్రీనివాస్ రెడ్డి,అసిస్టెంట్ మేనేజర్ పెంచల ప్రసాద్,సెంటర్ ఇంచార్జ్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు. వివరాలకు 9154535818,9154026353 అనే సెల్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

## విభిన్న ప్రతిభావంతునికి ఆదరణ కరువాయే!



**(మొదటి పేజీ తరువాయి)**అర్హత సాధించినప్పటికీ ఇప్పటికీ ఉద్యోగం రాకపోవడం ఆయన జీవితంలో పెద్ద సవాలుగా మారింది.

**20 ఏళ్లుగా విద్యార్థులకు మార్గదర్శి**

గత 20 ఏళ్లు మున్నూరు ప్రాంతంలో విద్యార్థులకు ట్యూషన్ చెప్పుతూ అనేక మందికి జ్ఞానం అందిస్తున్నారు. పేద మరియు వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులకు విద్యాభివృద్ధిలో ఆయన చేసిన సేవలు స్థానికంగా ప్రశంసలు పొందాయి. అనేక మంది విద్యార్థులు ఆయన దగ్గర చదివి మంచి స్థాయికి చేరుకున్నారని గ్రామస్తులు చెబుతున్నారు.

**సమాజ సేవలో ముందుండే సేవాభావం**

కరోనా మహమ్మారి సమయంలో ఆహార పంపిణీ, దుప్పట్లు పంపిణీ వంటి సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. విభిన్న ప్రతిభావంతుల సమస్యలపై పోరాడుతూ ప్రస్తుతం విభిన్న ప్రతిభావంతుల సంఘం అధ్యక్షుడిగా సేవలందిస్తున్నారు. సమాజ సేవకు గాను అనేక స్వచ్ఛంద సంస్థల నుంచి అవార్డులు అందుకున్నారు.

**కుటుంబ పరిస్థితి మరింత క్లిష్టం**

ప్రస్తుతం అబ్దుల్ ఖాదర్ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. వివాహమై ఇద్దరు కుమార్తెలు ఉండగా, తన అక్క కూడా దివ్యాంగ సమస్యలు ఉన్నాయని తెలిపారు. తన అక్కకు దివ్యంగుల సామాజిక రావాల్సిన పెన్షన్ కూడా అందడం లేదని ఆయన పేర్కొన్నారు. ఆరోగ్య సమస్యలు, సొంత ఇల్లు లేకపోవడం, తల్లిదండ్రులు లేకపోవడం వల్ల జీవితం మరింత కష్టంగా మారింది.

ఇటీవల ప్రైవేట్ పాఠశాలల్లో స్టడీ అవర్స్ ప్రారంభం కావడంతో ట్యూషన్‌లు తగ్గిపోయాయి. ప్రస్తుతం చిన్న జిరాక్స్ దుకాణం నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు.

**ప్రభుత్వాన్ని ఆశగా చూస్తున్న కుటుంబం**

సమాజానికి సేవ చేస్తూ, విద్యార్థుల భవిష్యత్తుకు మార్గం చూపుతున్న ఈ దివ్యాంగుడికి ప్రభుత్వం చేయూతనివ్వాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులలో ఒక ఉద్యోగాన్ని కేటాయిస్తే ఆయన కుటుంబ జీవనోపాధి మెరుగుపడుతుందని అభిప్రాయం వ్యక్తమవుతోంది. విద్య ద్వారా సమాజానికి సేవ చేయడం నా లక్ష్యం. ప్రభుత్వం ఒక అవకాశం ఇస్తే నా కుటుంబం నిలదొక్కుకుంటుంది," అని అబ్దుల్ ఖాదర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు ఈ సమస్యను పరిశీలించి సహాయం అందిస్తే సమాజానికి సేవ చేస్తున్న ఒక కుటుంబానికి ఇది పెద్ద బలంగా నిలుస్తుందని ప్రజలు కోరుతున్నారు. వీలైతే ముఖ్యమంత్రి కి డిప్యూటీ సీఎం నారా లోకేష్ కి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని కలిసి తన ఆవేదన చెప్పుకోవాలని అబ్దుల్ ఖాదర్ తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.







## సేవాలాల్ బంజారా సంఘం ఆధ్వర్యంలో హోలీ సంబరాలు

**-వేడుకల్లో పాల్గొన్న పి.రవీంద్రనాథ్ రెడ్డి, పాకా సురేష్**



**కడప టౌన్, మేజర్ న్యూస్ :**నగరంలోని 18వ డివిజన్ ఏ.ఎల్ కాలనీ నందు సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఆంజనేయ నాయక్, రాష్ట్ర అధ్యక్షులు హనుమంతు నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోనీ కుమార్ నాయక్, జిల్లా అధ్యక్షులు రామకృష్ణ నాయక్‌ల ఆధ్వర్యంలో మంగళవారం హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు లంబాడి వేషధారణలో ప్రదర్శించిన నృత్యాలు విశేషంగా కట్టుకున్నాయి. మహిళలు చేసిన బృంద నృత్యాలు అలరించాయి. ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు పోచిమరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,కడప నగర మేయర్ పాకా సురేష్ కుమార్, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి లు పాల్గొన్నారు. ముందుగా బంజారా సంఘం ఆరాధ్య దేవుడు సేవాలాల్ మహరాజ్ చిత్రపటం వద్ద టెంకాయలు కొట్టి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఏ.ఎల్ కాలనీ అభివృద్ధికి తమ వంతుగా వైఎస్ఆర్ సిపి కృషి చేసిందని తెలిపారు. ఈ కాలనీవాసులు అప్పట్లో కాంగ్రెస్, ప్రస్తుతం వైఎస్ఆర్ కాంగ్రెస్ వెంట ఉన్నారని తెలిపారు. ఎల్లవేళలా ఇక్కడ ప్రజల సమస్యలు పరిష్కారానికి తాము కృషి చేస్తామని చెప్పారు. మనకు అన్ని విధాల అండగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరిచిపోరాదని సూచించారు. అనంతరం సేవాలాల్ బంజారా సంఘం నాయకులు అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అప్పా నాయక్,అనిల్ కుమార్,నాగేశ్వర నాయక్,బాబు నాయక్,శివ నాయక్ , జిల్లా జాయింట్ సెక్రెటరీ బుక్కే ఈశ్వర్ నాయక్ ,కార్పొరేటర్ బాలస్వామి రెడ్డి, వైఎస్ఆర్సీపీ నాయకులు నిరంజన్ రెడ్డి,బంగారం శివ తదితరులు పాల్గొన్నారు.

## కలగా మారిన డంపింగ్ యార్డ్ ఏర్పాటు

**(మొదటి పేజీ తరువాయి)** తాత్కాలిక ప్రాతిపదికన డంపింగ్ యార్డ్‌గా మార్చి అక్కడే కొనసాగిస్తున్నారు. ఇక్కడ చుట్టూ వ్యవసాయ పొలాలు ఉన్నాయి. గాలికి ప్లాస్టిక్ కవర్లు పొలాల్లో పడుతున్న కారణంగా రైతులు ఇబ్బంది పడుతున్నారు. అంతేకాకుండా వ్యర్థాల కోసం వస్తున్న పందులతో తాము నష్టపోతున్నామని కర్షకులు వాపోతున్నారు. అయినప్పటికీ వీరి మొర అరణ్య రోదనగానే మిగిలిపోతుంది. ఎర్రగుంట్ల గ్రామపంచాయతీ గా ఉన్నప్పటి నుండి డంపింగ్ యార్డు ఏర్పాటు అంశం ప్రతిపాదనలో ఉంది. పురపాలికగా మారిన పిదప బలంగా మారింది. పెద్దనపాడు సమీపంలోని గుట్ట పోరంబోకు స్థలంలో నిర్మించాలని భావిస్తే పెద్దన పాడు గ్రామస్తులు ఏకంగా న్యాయస్థానాన్ని ఆశ్రయించి స్టే ఉత్తర్వులు తెచ్చారు. అటు పిమ్మట హనుమన గుత్తి రస్తాలో నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కొంత భూమిని కూడా కొనుగోలు చేశారు. కానీ హనుమన గుత్తి ప్రజల నుండి అభ్యంతరాలు రావడంతో ఈ ప్రతిపాదన నిలిచిపోయింది. స్థానిక సిపిఐ నేత ఎం.వి.సుబ్బారెడ్డి డంపింగ్ యార్డ్ అంశంలో చక్కటి ప్రతిపాదనతో ఉద్యమించారు. స్థానిక ఐసిఎల్ కాలనీ వెనుక భాగాన వంక పోరంబోకు స్థలంలో నిర్మిస్తే సమస్య ఉండదని సిపిఐ నాయకులు ప్రతిపాదించారు. వంకతో సంబంధం లేకుండా చుట్టూ ప్రహరి గోడలు నిర్మించి డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేయాలని సిపిఐ కరపత్రాలు ముద్రించి ఉద్యమ కార్యక్రమాలు చేసినప్పటికీ ఫలితం లేదు. ఏ కారణం చేతనో ప్రజా ప్రతినిధులు, అధికారులు సిపిఐ ప్రతిపాదనపై స్పందించలేదు. చివరగా అధికారులు డంపింగ్ యార్డ్ అనే పేరుతో కాకుండా మరో పేరుతో పెద్దనపాడు గుట్ట ప్రాంతంలోనే ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నారు. కానీ క్షేత్రస్థాయిలో నిర్మాణం పనులు ప్రారంభం కాలేదు. ఇదిలా ఉండగా ఎర్రగుంట్లకు సమీపంలో అనేక నాపరాయి గనుల గుంతలు ఉన్నాయి. వాటిని వినియోగించుకునే అవకాశం ఉన్నప్పటికీ పర్యావరణ అనుమతుల పేరిట ఈ అంశం కూడా గాలిలో కలిసిపోయింది. మొత్తంగా డంపింగ్ యార్డ్ కూడా లేని మున్సిపాలిటీగా ఎర్రగుంట్ల నిలిచింది.

## నో గవర్నమెంట్ రూల్స్,, ఓన్లీ సెల్ఫ్ రూల్స్,,

**(మొదటి పేజీ తరువాయి)**మున్సిపల్ పరిధిలోని ఆర్ఎస్ రోడ్డు సచివాలయ 2, ఉస్మాన్ నగర్ 2, బలిజపల్లి రోడ్డు సచివాలయం, సాయి నగర్ సచివాలయం, ఈడికి పాలెం సచివాలయం పరిధిలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఫిర్యాదులు అందుతున్నాయి. అవి ఎంతలా అంటే ప్రభుత్వం నిబంధనల కంటే ఈ సచివాలయాల పరిధిలో వారి సొంత నిబంధనలే అమలు చేస్తున్నారని, సర్టిఫికెట్ల కోసం వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొందరైతే ఏకంగా సర్టిఫికెట్ కి ఇంత అని రేటు కట్టి మరి ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నారని పలువురు ఆరోపణలు గుప్పిస్తూ, ఇప్పటికే ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదులు చేసినట్లు సమాచారం. అయితే ఫిర్యాదులు చేసిన తీరు మారని పరిస్థితుల్లో ఈసారి ఏకంగా ఇబ్బందులు చేసిన వారికి తగిన గుణపాఠం చెప్పేలా ప్రజలే ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకునేలా, పెద్ద ఎత్తున ఉన్నతాధికారుల వద్ద వీరి గుట్టు రట్టు చేసేలా బాధితులు సిద్ధమవుతున్నారని సమాచారం.

**తామే సర్వం అంటే ఎలా?**

తామే సర్వమని, తాము సంతకం పెట్టి పంపిస్తేనే ఏ సర్టిఫికెట్ కానీ ఎటువంటి పనులు కానీ జరుగుతాయని, తాము చెప్పినట్లే నడుచుకోవాలని కొందరు విఆర్వోలు వ్యవహరిస్తున్న తీరు వివాదాస్పదంగా మారింది. ఇటీవల కాలంలో తమ వద్దకు వచ్చే ప్రజలకు అర్థమయ్యే రీతిలో చెప్పడం మానేసి, ప్రభుత్వ నిబంధనల మేర వ్యవహరించకుండా తమకు ఇష్టం వచ్చిన రీతిలో నిబంధనలను అమలు చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. మరి సర్టిఫికెట్ల విషయం లోనూ, ఇతర ఆస్తుల విషయంలోనూ తాము అనుకున్న ప్రకారం తప్ప ప్రభుత్వం నిబంధనల ప్రకారం మున్సిపల్ పరిధిలోని చాలామంది విఆర్వోలు వ్యవహరించడం లేదని ఫిర్యాదులు వెల్లువలా వస్తున్నాయి. మొత్తానికి గవర్నమెంట్ నిబంధనల కంటే ఇక్కడ కొందరు వీఆర్వోల నిబంధనలే ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. మరి ఈ నిబంధనలు ప్రజల సమస్యలు పరిష్కరించడానికి లేక తమ పంతం నెరవేర్చుకోవడానికి అర్థం కాని పరిస్థితి లా తయారైంది. ఇందులో కొసమెరుపు ఏమిటంటే కొందరు వీఆర్వోలు తమకు ఏదైనా అనుమానం కానీ ఇబ్బంది కానీ కలిగితే మాత్రం ఎక్కడా ఉన్నతాధీకారులను సంప్రదించడం కానీ, వారి దృష్టికి కానీ తీసుకపోయే ఆలోచన లేకపోవడం ప్రజలకు మరింత ఇబ్బందులు కలగజేస్తున్నాయి. మున్సిపల్ పరిధిలో పరిస్థితి ఇలా ఉంటే రేపటి సంచికలో గ్రామాలలో వీఆర్వోల వ్యవహార శైలి పై ప్రత్యేక కథనం ఉండబోతుంది. ఇప్పటికైనా ప్రజల సేవ కోసం జీతాలు తీసుకునే అధికారులు కొంచెం అయినా వారిని ఇబ్బందుల నుండి బయట పడేస్తే బాగుంటుంది. ఎందుకంటే అధికారుల దగ్గరికి వచ్చే ప్రజలందరికీ అన్ని విషయాలు సమగ్రంగా తెలియాల్సిన అవసరం ఉండదు. ఇప్పటికైనా చదువుకొని ఉద్యోగాలు చేస్తుంటా కొందరు విఆర్వోల తీరు మార్చుకొని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీచేయండి



**కలకడ మేజర్ న్యూస్ :** నేడు తిరుమలకు విచ్చేసినటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డిని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీల రాష్ట్ర అధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.రాజ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ బాణావత్ మునీంద్ర నాయక్‌లు మర్యాదపూర్వకంగా కలిసి బొకేఇచ్చి శాలువతో సత్కరించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు ఎస్టీ కమిషన్ చైర్మన్‌తో పలు అంశాలు చర్చించడం జరిగింది అందులో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సకాలంలో నష్టపరిహారం అన్నడంలేదని త్వరగా మంజూరయ్యేందుకు కృషి చేయాలని కోరడంతో అందుకు ఆయన సానుకూలంగా స్పందించి త్వరలో రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశం జరిపి ప్రభుత్వం నుంచే వచ్చేటువంటి సదుపాయాలను ఎస్సీ ఎస్టీ ప్రజలకు అందేందుకు తన వంతు కృషి చేస్తానని అదేవిధంగా సమీక్ష సమావేశాల్లో నా దృష్టికి వచ్చేటువంటి ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఎస్సి, ఎస్టీ ప్రజల అభివృద్ధి కొరకు తోడ్పాటు అందిస్తానని వీరు తెలిపారు.

## ఘనంగా రంగుల హోలీ సంబరాలు



**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణంలో హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. హోలీ పండగ ను పురస్కరించుకొని పులివెందుల మండల పరిధిలోని నల్లపు రెడ్డి పల్లె గ్రామ సమీపంలో ఉన్న సుగాలి తండా తో పాటు కన్నంపల్లి గ్రామాలలో హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. హోలీ పండుగ సందర్భంగా చిన్న పిల్లలు పెద్దలు రంగులు జల్లుకుంటూ హోలీ సంబరాలు జరుపుకున్నారు.. చిన్నపిల్లల సైతం రంగులు రంగోలి జరుపుకుంటూ హ్యాపీ హోలీ అంటూ హోలీ సంబరాలు జరుపుకున్నారు.

## పరామర్శ



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్ల పట్టణంలోని బెస్తవీధిలో నివాసం ఉంటున్న సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ గుండ్లూరు అబ్దుల్ ఖాదర్ (93) అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి రితీష్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జరోసన్న మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

## బట్టల షాపులో అగ్నిప్రమాదం మూడు లక్షల ఆస్తి నష్టం

**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణంలోని బోలె వార్డ్ విద్యుత్ కార్యాలయం సమీపంలోని పీటర్ ఇంగ్లాండ్ బట్టల షాపులో మంగళవారం ఉదయం అగ్ని ప్రమాదం సంభవించింది. ప్రమాదవశాత్తు షాపులోని వైర్లు సర్క్యూట్ కావడం వలన అగ్నిప్రమాదం సంభవించి సుమారు మూడు లక్షల వరకు షాపులోని వస్త్రాలు బూడిద అయినట్లు బాధితులు తెలిపారు. బట్టల షాపులో అగ్ని ప్రమాదం జరుగుతుందని సమాచారాన్ని ఫైర్ స్టేషన్ అధికారులకు తెలపడంతో వారు హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు అప్పటికే పట్టణ షాపులోని వస్త్రాలన్నీ కాలి బూడిద అయినట్లు ఫైర్ స్టేషన్ పోలీసులు తెలిపారు.






## చైతన్య స్వచ్ఛంద సంస్థలో వైభవంగా హోలీ సంబరాలు

**- రంగులతో మునిగి తేలిన చిన్నారులు,వృద్ధులు**




**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పట్టణంలో దేవతా నగర్ నందు గల చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో హోలీ సంబరాలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి.బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ పట్నం గిరిజమ్మాల్,అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి.సుబ్రహ్మణ్యం,జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి ఉపాధ్యాయులు మరియు చిన్నారులు ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులు ఆనందకరంగా కేరింతలతో రంగులతో హోలీ పండుగను నిర్వహించారు.ఈ సందర్భంగా జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి మాట్లాడుతూ చెడుపై మంచిని సాధించడమే హోలీ పండుగకు నిర్వచనమన్నారు.ఇది వసంత రుతువులో పౌర్ణమి రోజున వస్తుందని,అతి భయంకరమైన రాక్షసి హోలీకా దేవిని వధించిన రోజు ప్రజలు ఆనందకరంగా జరుపుకుంటారన్నారు.ఇదే హోలీ పండుగ ప్రత్యేకత అని కొనియాడారు.అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అన్ని మతాలవారు భారతదేశంలో అంగరంగ వైభవంగా రంగులతో హోలీ పండుగను నిర్వహిస్తారు.తరువాత పిల్లలందరూ రంగులను ముఖాలకు పూసుకుని ఆనందకరంగా హోలీ పండుగ శుభాకాంక్షలు దాతలకు మదనపల్లి పుర ప్రజలందరికీ తెలియజేశారు.

## చోరీలకు అలవాటు పడిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్

**- నిందితుడి అరెస్ట్,రూ.40 లక్షల విలువైన నగలు స్వాధీనం**

**- అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి వెల్లడి**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా ఉంటూ విలాసాలకు అలవాటు పడి,దొంగతనాలను వృత్తిగా మార్చుకున్న ఒక మోస్ట్ వాంటెడ్ హాబిచ్యువల్ అఫెండరును అన్నమయ్య జిల్లా పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు.నిందితుడి నుండి సుమారు రూ.40 లక్షల విలువైన 250 గ్రాముల బంగారు ఆభరణాలు,930 గ్రాముల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి వెల్లడించారు. మదనపల్లె మండలం,ఈశ్వరమ్మ కాలనీకి చెందిన కోరకూటి రాజేష్ (35) వృత్తిరీత్యా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్.కరోనా సమయంలో ఉద్యోగం కోల్పోడంతో సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో నేరాల బాట పట్టాడు.మదనపల్లె పట్టణం,కజిన్స్ స్ట్రీట్ లో ఉంటున్న రెడ్డి ప్రసాద్ ఫిబ్రవరి 16న ఊరికి వెళ్లడంతో రెక్కీ నిర్వహించిన రాజేష్ ఇంట్లోకి చొరబడి బీరువాలో ఉన్న 200 గ్రాముల బంగారు ఆభరణాలు, 2 కిలోల వెండి వస్తువులు అపహరించాడు.మదనపల్లి వన్ టౌన్ పి.ఎస్. క్రైమ్ నెంబర్ 49/2026 (యు/సెక్షన్ 331(3),305(ఎ) బిఎన్ఎస్) : ఫిబ్రవరి 16న మదనపల్లి బీసెంట్ రోడ్డులోని ఒక ఇంట్లో చొరబడి భారీగా బంగారు,వెండి ఆభరణాలను అపహరించాడు.గత ఏడాది మార్చి 24న దేవాలయం వీధిలోని వృద్దురాలు రాజమ్మ మెడలోని 30 గ్రాముల చైన్ ను అపహరించాడు.ఇదే ఏడాది ఫిబ్రవరి 6న దేవాలయం వీధిలోనే మరో వృద్ధురాలు విజయ మెడలోని 25 గ్రాముల బంగారు గొలుసును దొంగిలించాడు. వరుస చోరీల నేపథ్యంలో ఎస్పీ ఆదేశాల మేరకు,అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి పర్యవేక్షణలో మదనపల్లి 1 టౌన్ సిఐ కె.రాజారెడ్డి,సి.సి.ఎస్ ఇన్ స్పెక్టర్ ఎం.చంద్రశేఖర్,ఎస్.ఐ ఎస్.కె రహమతుల్లా,సి.సి.ఎస్ ఎస్.ఐ ఎం.కె నరసింహులు వారి బృందం మార్చి 3న నిందితుడిని అరెస్ట్ చేశారు.ఈ మూడు కేసులకు సంబంధించిన రూ.40 లక్షల నగలను స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు బానిసలై నేరాల బాట పట్టడం వల్ల వారి భవిష్యత్తు అంధకారమవుతుందన్నారు.చదువుల్లో రాణించి జీవితంలోపైకి రావాలి తప్ప,దొంగతనాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కేసును ఛేదించిన పోలీస్ అధికారులను,సిబ్బందిని ఎస్పీ అభినందించి,నగదు రివార్డులను అందజేశారు.

## మేక పాలు తాగితే.. డెంగ్యూ తగ్గుతుందా?

**- బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు**



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** నిపుణుల ప్రకారం. మేక పాలతో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఆవు పాలు మాదిరిగానే మేక పాలు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ఆరోగ్యనిపుణు లు చెబుతున్నారు. పోషకగుణాలు అధికంగా ఉండే ఈ పాలను తాగడం వల్ల పలు ఆరోగ్య సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చునని చెబుతున్నారు. ప్రొటీన్స్, కాల్షియం ఎక్కువగా ఉండే మేక పాలను తాగడం వల్ల ఎముకలు దృఢంగా మారుతాయి. మేక పాలల్లో అమినోయాసిడ్స్ పుష్కలంగా ఉ ండటం వల్ల శరీరానికి కావాల్సిన పోషకాలు అన్ని సక్రమంగా అందుతాయి. ఇది ఆవు పాల కంటే ఎక్కువ ప్రోటీన్, అవసరమైన విటమిన్లు, తక్కువ లాక్టోస్ కలిగి ఉంటుంది. దీని కారణంగా ఇది సులభంగా జీర్ణమవుతుంది. ఒక కప్పు మేక పాలు తీసుకోవడం వల్ల 30 శాతం ఫాటీ ఆమ్లాలను శరీరం అధికంగా పొందుతుందని ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. మేక పాలలో ఉండే బయోఆర్గానికి సోడియం శరీరానికి చాలా మేలు చేస్తుంది. కణాల అభివృద్ధికి ఉపయోగపడుతుంది. మేక పాలు తాగడం వల్ల రోగ నిరోధక శక్తి మెరుగుపడుతుంది. ప్రతిరోజు మేకపాలు తాగడం వల్ల రక్తపోటు నియంత్రిస్తుంది. మేక పాలను తాగడం వల్ల జీవక్రియ మెరుగుపడుతుంది. డెంగ్యూ సోకిన వారికి రక్తంలో ప్లేట్ లేట్స్ తగ్గిపోతుంటాయి. వారికి మేక పాలు ఇస్తే మంచి ఫలితం ఉంటుందని చెబుతారు. కానీ, డెంగ్యూ చికిత్సతో దీనికి ఎటువంటి సంబంధం లేదు. ఇది ఒక పోషకమైన ఎంపిక, శరీరానికి అవసరమైన పోషణను అందించగలదని నిపుణులు అంటున్నారు. అయితే ఇది ప్లేట్లెట్లను పెంచడంలో లేదా డెంగ్యూ వైరస్ ప్రభావాన్ని నేరుగా నియంత్రించడంలో సహాయపడదు. డెంగ్యూ అనేది డెంగ్యూ వైరస్ వల్ల కలిగే వైరల్ ఇన్ఫెక్షన్. డెంగీ దోమ కుట్టడం వల్ల ఇది వ్యాపిస్తుంది. ఇక.. ఈ దోమ కుట్టిన తర్వాత విపరీతమైన జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. డెంగ్యూకి ఉత్తమ చికిత్స ఫ్లూయిడ్ థెరపీ అని నిపుణులు అంటున్నారు, రోగి వీలైనంత ఎక్కువ ద్రవాన్ని తీసుకోవాలి, ఓఆర్ఎస్ తీసుకోవాలి, ఇది శరీరంలో ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడుకో వడంలో సహాయపడుతుంది. ఈ సమయంలో విశ్రాంతి తీసుకోవడం చాలా ముఖ్యం అంటున్నారు నిపుణులు.

## పాస్ పోర్ట్ పోయినది

కుర్రపోతుల మల్లికార్జున S/O కుర్రపోతుల రామయ్య అను నా యొక్క B6885069 నంబర్‌గల నాయొక్క పాస్ పోర్ట్ ఫిబ్రవరి 20వ తేదీన మా స్వగృహం వడ్డీపల్లి గ్రామం నుండి నాగవరంకు వస్తుండగా మార్గమధ్యంలో పోయినది. కావున ఎవరికైనా దొరికినచో దయవుంచి క్రింది నెంబర్‌కు సమాచారం అందించగలరు. 9676080570

# విజయభారతి ఆంగ్లమాధ్యమ పాఠశాలలో ఘనంగా సైన్స్ ఫెయిర్

■ ప్రత్యేకంగా ఆకట్టున్న విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శనలు ■ హాజరైన ఏపీ సైన్స్ సిటి సీఈఓ కేసినేని వెంకటేశ్వర్లు,ఎమ్మెల్యే జహా



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె పట్టణం,సొసైటీ కాలనీలోని విజయభారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ దిగ్విజయంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ఏపీ రాజధాని అమరావతి సైన్స్ సిటి సీఈఓ కేసినేని వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే షాజహాన్ బాషా,చల్లపల్లె నరసింహారెడ్డిలుముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులు విద్యతోపాటు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలన్నారు.విద్యార్థులు రూపొందించిన ప్లానిటోరియం,స్పేస్ సెంటర్,వ్యవసాయ పద్ధతులపై తయారు చేసిన ప్రాజెక్టులు ఎంతో అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు.విజయభారతి పాఠశాల యాజమాన్యం విద్యతోపాటు సాంకేతిక పరిజ్ఞానం ,క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలు,కరాటేపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు.అత్యంత ప్రతిష్టాత్మకమైన ఎన్.సీ.ఈ.ఆర్.టి దేశవ్యాప్తంగా కొంతమంది విద్యార్థులనుఎంపిక చేయగా అందులో విజయభారతివిద్యార్థిఉండడంగొప్ప విషయమన్నారు. అనంతరం విజయభారతి చైర్మన్ డాక్టర్ ఎన్.సేతు మాట్లాడుతూ ప్రతి ఏడాది తమ పాఠశాలలో సైన్స్ పెయిర్ నిర్వహించడం ఆనవాయితీ అన్నారు.అదే స్ఫూర్తితో ఈ ఏడాది విద్యార్థులు సుమారు 200 ప్రాజెక్టులు రూపొందిచడం చాలా సంతోషమన్నారు.తమ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి విచ్చేసిన సైన్స్ సిటి సీఈఓ కేసినేని వెంకటేశ్వర్లు,ఎమ్మెల్యే షాజహాన్ బాషాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.అందరి సహకారంతోభవిష్యత్తులో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నిశ్చితసేతు,బిజెపినాయకులు అజ్మతుల్లా ఖాన్,బండి ఆనంద్,టిడిపినాయకులుసీడ్‌మల్లికార్జున నాయుడు ,జంగాల వెంకటరమణ,నవీన్ చౌదరి,రైస్ మిల్ శశి కుమార్,రేపనబాబు,రాజారెడ్డి పాల్గొన్నారు.



# 6న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో సరస్వతీ పూజ



**గాలివీడు,మేజర్‌న్యూస్;** ఈనెల 6వ తేదీన మండలకేంద్రం పెద్దూరులో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు సరస్వతీ పూజ నిర్వహిస్తున్నట్లు దేవాదాయ శాఖ ఈఓ కొండారెడ్డి పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లోని హిందూ ఆలయాల్లో జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ జిల్లా అధికారి విశ్వనాథ ఆధ్వర్యంలో సరస్వతీ పూజలు నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా 10 వ తరగతి పరీక్షలకు సన్నద్ధమౌవుతున్న విద్యార్థులు ముందస్తుగా అన్ని ఆలయాల్లో సరస్వతీ పూజ నిర్వహించడంతో పదవతరగతి ఉత్తీర్ణత శాతం పెంచేందుకు దోహదపడతాయన్నారు.ఈ పూజా కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొనిఅమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.



# సేవాలాల్ బంజారా సంఘం ఆధ్వర్యంలో హోలీ సంబరాలు

వేడుకల్లో పాల్గొన్న పి.రవీంద్రనాథ్ రెడ్డి,పాకా సురేష్



**కడప టౌన్, మేజర్ న్యూస్ :** నగరంలోని 18వ డివిజన్ ఏ.ఎల్ కాలనీ నందు సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఆంజనేయ నాయక్, రాష్ట్ర అధ్యక్షులు హనుమంతు నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోనీ కుమార్ నాయక్ , జిల్లా అధ్యక్షులు రామకృష్ణ నాయక్ ల ఆధ్వర్యం లో మంగళవారం హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు లంబాడి వేషధారణలో ప్రదర్శించిన నృత్యాలు విశేషంగా కట్టుకున్నాయి. మహిళలు చేసిన బృంద నృత్యాలు అలరించాయి. ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు పోచిమరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,కడప నగర మేయర్ పాకా సురేష్ కుమార్, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి లు పాల్గొన్నారు.ముందుగా బంజారా సంఘం ఆరాధ్య దేవుడు సేవాలాల్ మహరాజ్ చిత్రపటం వద్ద టెంకాయలు కొట్టి ఘనంగా నివాళులు అర్పించారు.ఈసందర్భంగారవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఏ.ఎల్ కాలనీ అభివృద్ధికి తమ వంతుగా వైఎస్ఆర్ సిపి కృషి చేసిందని తెలిపారు. ఈ కాలనీవాసులు అప్పట్లో కాంగ్రెస్, ప్రస్తుతం వైఎస్ఆర్ కాంగ్రెస్ వెంట ఉన్నారని తెలిపారు. ఎల్లవేళలా ఇక్కడ ప్రజల సమస్యలు పరిష్కారానికి తాము కృషి చేస్తామని చెప్పారు. మనకు అన్ని విధాల అండగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరిచి పోరాదని సూచించారు. అనంతరం సేవాలాల్ బంజారా సంఘం నాయ కులు అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానిం చారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం జిల్లా ఉపాధ్యక్షులుఅప్పా నాయక్,అనిల్ కుమార్,నాగేశ్వర నాయక్,బాబు నాయక్,శివనాయక్ ,జిల్లా జాయింట్ సెక్రెటరీ బుక్కే ఈశ్వర్ నాయక్ ,కార్పొరేటర్ బాలస్వామి రెడ్డి, వైఎస్ఆర్సీపీ నాయకులు నిరంజన్ రెడ్డి,బంగారం శివ తదితరులు పాల్గొన్నారు



# వైభవంగా శ్రీ కదిరి నరసింహ స్వామి పూజలు



**పెద్దతిప్ప సముద్రం, మేజర్‌న్యూస్:** పెద్ద తిప్ప సముద్రం మండలం మల్లెల గ్రామం గొందిపల్లి వద్ద కొండగుట్టలలో వెలిసిన శ్రీ కదిరి నరసింహ స్వామి దేవాలయం నందు మంగళవారం ఉదయం 10 గంటల నుంచి ఆలయంలో అభిషేకాలు. పూజా కార్యక్రమాలు ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా రాత్రి హరి భజనలు. చెక్కల కోలాటాలు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. కదిరి పౌర్ణమి సందర్భంగా భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పిటియం. బి.కొత్తకోట. మొలకలచెరువు మండలాల పాటు కర్ణాటక ప్రాంతాల నుంచి భక్తులు పూజా కార్యక్రమాలకు విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## విద్యార్థుల కృషి ఫ్యాకల్టీ మార్గదర్శకత్వంతోనే

# విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్మెంట్ ఉద్యోగాలు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** విద్యార్థుల కృషి, క్రమశిక్షణ మరియు ఫ్యాకల్టీ మార్గదర్శకత్వంతోనే విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్మెంట్ ద్వారా ఉద్యోగాలు సాధించారని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కాలేజీ కరస్పాండెంట్ శివకుమార్ గుప్తా, చైర్మన్ వాసుదేవ గుప్తా, ప్రిన్సిపాల్ రామాంజనేయులు తెలిపారు. మంగళవారం మండలంలోని పెదశెట్టిపల్లి గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మా స్యూటికల్ సైన్సెస్ కాలేజీలో వారి ఆధ్వర్యంలో ఘనంగా క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్ ప్రముఖ ఔషధ మరియు ఎలక్ట్రానిక్స్



సంస్థలు హెటెరో ల్యాబ్స్ 30 మందికి, డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ 11మందికి,ఫాక్స్ కాన్ 50 మందికి, టాటా ఎలక్ట్రానిక్స్ 30 మందికి కలిపి మొత్తం 121 మంది విద్యార్థులు ఈ క్యాంపస్ ప్లేస్మెంట్ ద్వారా ఉద్యోగ అవకాశాలు పొందారు. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్లో ముఖ్యంగా లక్ష్మి వెంకటేశ్వర ఫార్మసీ కళాశాల విద్యార్థులుఅధిక సంఖ్యలో ఉద్యోగాలు సాధించారు. అలాగే సమీపంలోని ఇతర కళాశాలల విద్యార్థులు కూడా పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందారు. అందరికీ సమానంగా అవకాశాలు కల్పిస్తూ కళాశాల మేనేజ్ మెంట్ మరియు ప్లేస్మెంట్ సెల్ పూర్తి సహకారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల కృషి, క్రమశిక్షణ మరియు ఫ్యాకల్టీ మార్గదర్శకత్వం వల్లే ఈ విజయాలుసాధ్యమయ్యాయనితెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ప్రముఖ సంస్థలను ఆహ్వానించి విద్యార్థులకు ఉత్తమమైన అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. క్యాంపస్ ప్లేస్మెంట్ విజయవంతం కావడంపై విద్యార్థులు, అధ్యాపకులు మరియు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# శ్రీ చైతన్య స్కూల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు

**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి.ఈ నేపథ్యంలో కడప సి.కె దిన్నె పరిధిలోని శ్రీ చైతన్య స్కూల్లో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సి.కె దిన్నె ఎస్.ఐ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పలు ముఖ్య అంశాలపై సూచనలు అందించారు.ఈ సందర్భంగా ఎస్.ఐ శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో ముందుకు సాగితేనే అత్యున్నత స్థాయికి చేరుకోవచ్చని పేర్కొన్నారు. సమాజం పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా కృషి చేసి సమాజానికి, దేశానికి సేవ చేయాలన్నారు. దేశ భవిష్యత్తు విద్యార్థులు, యువత చేతుల్లోనే ఉందని గుర్తుంచుకోవాలనిఅన్నారు.కార్యక్రమంలో భాగంగా పోక్సోచట్టం,పిల్లలభద్రత,బాల్య వివాహాల నివారణ, ఈవ్ టీజింగ్ నివారణ, డయల్-112 సేవలు,



రహదారి భద్రత, గుడ్ టచ్ , బ్యాడ్ టచ్, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు, సైబర్ నేరాల నివారణవంటి అంశాలపై మహిళా పోలీస్ సిబ్బంది విద్యార్థులకుసమగ్రఅవగాహనకల్పించారు. కార్యక్రమంలోపాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయంలో 3 రోజుల పాటు ప్రవచనాలు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** స్థానిక మెయిన్ బజార్ లో వున్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి దేవస్థానంలోఈనెల 6వ తేదిశుక్రవారం, 7వ తేది శనివారం, 8వ తేదిఆదివారం ప్రతిరోజు సాయంత్రం 6.30 గంటల నుండి రాత్రి 8.30 గంటల వరకుడాక్టర్ బాచంపల్లి సం తోష్ కుమార్ శాస్త్రిచే మహాభా రతం శ్రీ కృష్ణరాయబారం, శ్రీలక్ష్మి నరశింహ్మా ఆ విర్భావంఅనేఅంశములపై విశేష ప్రవచనాలుజరుగుతాయని ఆర్య వైశ్య సభసభ్యులుఒకప్రకటనలోతెలి పారు. కావునప్రజలు పాల్గొనాలన్నారు.

# రెడ్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు గా డాక్టర్ నాగ దస్తగిరి రెడ్డి



**ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్:** ప్రొద్దుటూరు రెడ్ల సంఘం నూతన అధ్యక్షుడుగా డాక్టర్ దాదిరెడ్డి నాగదస్తగిరి రెడ్డి గెలుపొందారు. అధ్యక్షుడు, కోశాధికారి పదవులకు మంగళవారం ఎన్నికలునిర్వహించారు.అధ్యక్షుడి రేసులో కందుల ముని రెడ్డి, డాక్టర్ దాదిరెడ్డి నాగదస్తగిరి రెడ్డి, డాక్టర్ వై.వి. రామ ముని రెడ్డి పోటీలో నిలవగా, రామ ముని రెడ్డి వ్యక్తిగత కారణాల వల్ల పోటీ నుండి వైదొలిగినా విత్ డ్రా సమయం దాటడంతో ఎన్నికలలో అభ్యర్థిగా వున్నారు. మంగళవారం స్థానిక యర్రగుంట్ల రోడ్డులో వున్న రెడ్ల కళ్యాణ మండపం నందు ఎన్నికల అధికారులు ప్రభాకర్ రావు, రమణారెడ్డి ల ఆధ్వర్యంలో కోశాధికారి పదవి కోసం ఎల్.వి. రమణారెడ్డి, కొండల సూర్య నారాయణ రెడ్డి బరిలో నిలిచారు. అధ్యక్ష, కోశాధికారిపదవులకుఎన్నికలు నిర్వహించారు.రెడ్డి సేవా సంఘం 13 మంది కార్యవర్గ సభ్యులకు గాను 11 మంది ఏకగ్రీవంగా ఎన్నికవ్వగా అధ్యక్ష, కోశాధికారి ఎన్నికలు జరిగాయి. 457 ఓట్లకు గానూ 364 ఓట్లు పోలవ్వగా, 3 ఓట్లు చెల్లనివిగా ఎన్నికల అధికారులు పరిగణించారు. ఈ నేపథ్యంలో అధ్యక్ష ఎన్నికల్లో కె. ముని రెడ్డి కి 117 ఓట్లు, డాక్టర్ దాదిరెడ్డి నాగదస్తగిరి రెడ్డి కి 239 ఓట్లు, డాక్టర్ వై.వి. రామ ముని రెడ్డి కి 5 ఓట్లు రాగా, డాక్టర్ నాగదస్తగిరి రెడ్డి 122 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అదేవిధంగా ఎల్.వి. రమణారెడ్డి, కొండల సూర్యనారాయణ రెడ్డి మీద 68 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ నేపథ్యంలో నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా డాక్టర్ నాగదస్తగిరి రెడ్డి, ఉపాధ్యక్షులుగా శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి, బి.వి. సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మార్తల సుధాకర్ రెడ్డి, కోశాధికారిగా ఎల్.వి. రమణారెడ్డి, కార్యనిర్వాహక కార్య దర్శిగా అట్ల నరసింహారెడ్డి, హ కార్యదర్శులుగా కొవ్వూరు రమేష్ రెడ్డి, గంగిరెడ్డి మాదవరెడ్డి, కార్యవర్గ సభ్యులు గా గంగిరెడ్డి రామ సుబ్బారెడ్డి, జి. రాజగోపాల్ రెడ్డి, బసిరెడ్డి ప్రసాద్ రెడ్డి, సాకం నాగేశ్వర రెడ్డి, బండి ఆత్మకూరు వెంకట్రామిరెడ్డి ఎన్నికయ్యారు. ఎన్నికల అనంతరం వారు మాట్లాడుతూ 2002 లో సంఘం ఏర్పాటు చేసిన నాటి నుండి కళ్యాణ మండపం ఏర్పాటు చేయాలని యోచించి, 2007 లో నిర్మించామని, నాటి నుండి నేటి వరకు తమకు సంఘ సభ్యుల, దాతల సహకారం మరువ లేనిదన్నారు. ప్రస్తుతం నూతన కార్యవర్గం సంఘం అభ్యున్నతికి, కళ్యాణ మండపం అభివృద్ధికి కృషి చేస్తామని వివ రించారు. తాము గతంలో తెలిపిన విధంగా 6 నెలల లోపు కళ్యాణ మండపంలో సెంట్రల్ ఏసీ, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. త్వరలో వైద్య శిబిరాలు, రైతుల సమస్యల పరిష్కారానికి, ఇతర వర్గాల వారి అభ్యున్నతికి కార్యక్రమాలు నిర్వహిస్తామని వివరించారు.

# ఒంటిమిట్ట జడ్పిటిసి అద్దలూరు ముద్దు కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్;**
ఒంటిమిట్ట.కీర్తిశేషులు అద్దలూరి సుబ్బరామిరెడ్డి వర్ధంతి సందర్భంగా అమ్మ ఒడి అనాథ శరణాలయంలోఅన్నదానంఅమ్మఒడి అనాథ శరణాలయం లో కీర్తిశేషులు అద్దలూరి సుబ్బ రామిరెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళవారం అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ఒంటిమిట్ట జడ్పిటిసి సభ్యులు అద్దలూరి ముద్దు కృష్ణారెడ్డి ఆధ్వర్యం వహించారు. సుబ్బరామిరెడ్డి స్మృతిని స్మరించుకుంటూ ఆయన కుటుంబ సభ్యులు బాల కృష్ణారెడ్డి, హరికృష్ణారెడ్డి కలిసి అనాథశరణాలయంలోని చిన్నారులకు ప్రత్యేకంగా భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి భోజనం వడ్డించి, వారి ఆరోగ్యం, విద్యాభివృద్ధి గురించి తెలుసు కున్నారు. సమాజంలోసేవాభావం పెంపొందిం చాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బొబ్బిలి రాయుడు, భాషా, మాసిం భాషా, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, అద్దలూరి సుబ్బరామిరెడ్డి గారి సేవలను స్మరించుకుంటూ, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని ఆకాంక్షించారు.అనాథ శరణాలయం రెవెన్యూ సేవా సంస్థ ప్రతినిధులు, అమ్మ ఒడి బడి పిల్లల తరపున ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన అద్దలూరికుటుంబసభ్యులకుకృతజ్ఞతలు తెలిపారు. చిన్నారుల పట్లచూపిన మానవతా దృక్పథం ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.



# ఉల్లాసంగా కేరింతల నడుమ చిన్నారులు హోలీ వేడుకలు

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని అమ్మవారిశాల వీధిలో హోలీ దినోత్సవ సందర్భంగా మంగళవారం పాఠశాలలు సెలవు దినము కావడంతో చిన్నారులు రంగుల పండుగ హోలీ కార్యక్రమాన్ని వివిధ రకాల రంగులతో కేరింతలు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ ఎంతో ఉత్సాహపరితంగా పాల్గొని రంగులతో కలిపిన నీటిని వాటర్ గనుల ద్వారా చల్లుకుంటూ ప్రధానవీర వీధుల గుండా కేరింతల కొడుతూ హ్యాపీ హోలీ హ్యాపీ హోలీ అంటూ ఆనందంగా గెంతులేశారు. చిన్నారులకు తోపాటు యువకులు మహిళలు హోలీ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఉత్తేజపరిచి వారికి అవసరమైన అందిస్తూ వారితోపాటు వీరు కూడా హోలీ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కొందరు యువతులు మాట్లాడుతూ అన్ని రంగులు ఉంటేనే పకృతికి అందం అన్ని మతాలు కలిసి ఉంటేనే దేశానికి ఆనందం అంటూ అదేవిధంగా రంగుల పండుగ హోలీ అనేది సమాజంలోని ఒకరి ఒకరు మనసుల కలియగాని ఈర్ష ద్వేషాలు విడనాడి ప్రేమ అనురాగాలు అందజేసే దినోత్సవం హోలీ దేవుని దినోత్సవం అంటూ కేరింతలు పడుతూ ఆనందంగా వీధులలో



వివిధ రకాల రంగులతో కలిపిన నీరు చల్లుకుంటూ రంగులు పూసుకుంటూ ఆనందంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో చిన్న వయసు చిన్నారుల నుంచి యువత వరకు ఆనందంగా పాల్గొన్నారు.

# అనంతపురం ద్రాక్షపండ్లకు భౌగోళిక సూచిక (జిఐ) ట్యాగ్

■ మిట్స్ యూనివర్శిటీ వైస్ ■ ఛాన్సులర్ డాక్టర్ సి.యువరాజ్

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ - టు - బి యూనివర్సిటీ వారు అనంతపురం ద్రాక్షపండ్లకు భౌగోళిక సూచిక (జిఐ) ట్యాగ్ కోసం అధికారికంగా దరఖాస్తు సమర్పించబడిందని మంగళవారం వైస్ - ఛాన్సులర్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. యూనివర్సిటీలోని మిట్స్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఫెసిలిటేషన్ సెంటర్ (మిట్స్ - ఐ.పీ.ఎఫ్.సి) మద్ధతుతో ఈ దరఖాస్తు సమర్పించబడిందని ఆయన తెలిపారు. అనం తపురము ద్రాక్ష పండ్లకు ప్రత్యేక గుర్తింపు ఉందని,ముదురు రంగు,అధిక రసం,సమతుల్యమైన తీపిరుచి,తేలికపాటి పులుపు ,మెత్తని గుజ్జు మరియు ఎక్కువ కాలం నిలువ ఉండే లక్షణాలు ఈ ప్రాంతానికి ప్రత్యేకమైన వ్యవసాయ - వాతావరణ పరిస్థితులతో ముడిపడి ఉన్నాయని తెలిపారు. అనంతపురము ద్రాక్ష సాగు దారులు మరియు ఉత్పత్తిదారుల సంఘం చెన్నై లోని భౌగోళిక సూచికల రిజిస్ట్రీ,ఐపిఆర్ కార్యాలయానికి జి.ఐ దరఖాస్తును సమర్పించింద న్నారు. ఈ దరఖాస్తు ద్వారా అనంతపురము ద్రాక్షపండ్లను అనంతపురం భౌగోళిక ప్రాంతానికి ప్రత్యేకంగా చెందిన విలక్షణ వ్యవసాయ ఉత్పత్తిగా అధికారిక గుర్తింపు పొందేలా కోరుతున్నామని పేర్కొన్నారు. జి.ఐ రక్షణ ద్వారా ఉత్పత్తి పేరు దుర్వినియోగాన్ని నిరోధించడం,నిజమైన సాగుదా రులకు మెరుగైన ధరలు లభించేలా చూడడం మరియు దేశీయ, అంతర్జాతీయమార్కెట్లలోఅనంతపురంద్రాక్ష పండ్ల విలువనుపెంచడంసాధ్యమవుతుందని తెలిపారు. ఈ రిజిస్ట్రేషన్‌కు దోహదపడిన అవని ఫారం ల్యాబ్ టెక్నాలజీస్ (అఫ్లాబట్) ఫార్మర్స్ ప్రొడ్యూసర్



కంపెనీ లిమిటెడ్,అనంతపూర్, మిట్స్ ఇంటెలెక్చువల్‌ప్రాపర్టీఫెసిలిటేషన్‌సెంటర్(మిట్స్ - ఐ.పీ.ఎఫ్.సి) మిట్స్ ఆర్అండ్‌డి సెల్ వారి ప్రయత్నాలను మిట్స్ యూనివర్సిటీ వ్యవస్థాపక ఛాన్సలర్ డాక్టర్‌ఎన్.విజయభాస్కర్‌చౌదరి అభినందించారు.కార్యక్రమంలోవైస్‌ఛాన్సల్లర్‌డాక్టర్ సి.యువరాజ్, అడ్వైజర్ (ఆర్ అండ్‌డి) డాక్టర్ తులసిరామ్ నాయుడు,డీన్- రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ డాక్టర్ చెరుకూరి రవీంద్రనాథ్,ఉత్పత్తిదారుల కంపెనీ ప్రతినిధి బి.సర్వేశ్ తదితరులు పాల్గొన్నారు.

# కల్వర్టుకు రెండు గండ్లు ..!

– పట్టించుకోని అధికారులు



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** దువ్వూరు సెంటర్లోని ప్రొద్దుటూరు వెళ్లే దారిలో వైయస్సార్ విగ్రహం సమీపంలో కల్వర్టు కుంగిపోయి రెండు గోతులు ఏర్పడ్డాయి.గత నెలలో గండ్లు ఏర్పడగా ప్రమాదం జరగకుండా ఉండెందుకు గుంతను మట్టితో తాత్కాలికంగా పూడ్చిన మరలా యదావిధిగా గోతులు ఏర్పడ్డాయి.వీటిని పూర్తిగా తోలగించి నూతన కల్వర్ట్ ఏర్పాటు చేస్తే శాశ్వత పరిష్కారం ఉంటుందని వాహన దారులు, గ్రామ ప్రజలు కోరుతున్నారు. దాదాపు నెలరోజులు అవుతున్న తూతు మంత్రంగా గుంతలకు మట్టి పోస్తున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చేపట్టలేకపోతున్నారు. గత రెండు సంవత్సరాల నుంచి ఇదే పరిస్థితి ఉంది.ఏదైన ప్రమాదం జరగక ముందే చర్యలు తీసుకోవాలని వాహన దారులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణం లోని నారాయణ కాలేజ్ దగ్గర కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయుచున్న సందర్భంగా నేడు ఉదయం. 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నారాయణ కాలేజ్ చుట్టు పక్కలప్రాంతంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. దయచేసి వినియోగదారులుసహకరించవలసినదిగా విద్యుత్‌ఏఈజగదీశ్వర్‌రెడ్డి అన్నారు

# వన్యప్రాణి సంరక్షణపై అవగాహన కార్యక్రమం...



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని అంగజాలవారిపల్లి పెద్దపాళ్యం గ్రామాలలో మంగళవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో అటవీ అగ్ని ప్రమాదాల నివారణవన్యప్రాణి సం రక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు మాట్లాడుతూ అడవులనరికివేత,నివాసస్థలాలనాశనం,వేట, కాలుష్యంవాతావరణ మార్పుల వల్ల చాలా జాతులు అంతరించిపోతున్నాయి. గ్రామస్థులకు అటవీ అగ్ని ప్రమాదాల కారణాలు, నివారణ చర్యలు, అటవీ సంపద వన్యప్రాణులనురక్షించాల్సిన అవసరం గురించి వివరించారు. గ్రామస్థులు చురుకుగా పాల్గొని అటవీ సంరక్షణకు తమ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ కలిసిన టిడిపి నేతలు

సింగల్ విండో చైర్మన్ దశరథ రామానాయుడు

**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డిని సిద్ధవటం మండల టిడిపి నేతలు కలిసి సిద్ధవటం సొసైటీ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన దృష్టికి తీసుకెళ్లారు ఈ సందర్భంగా మంగళవారం సింగిల్ విండో చైర్మన్ దారపునేని దశరథ నాయుడు సిద్ధవటం మం డలంలోని కమ్మ పాలెం గ్రామంలో తన నివాసంలో ఆయన మాట్లాడుతూ డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డిని మంగళవారం ఉదయం బద్వేల్‌లో తననివాసంలో కలిసి సొసైటీ అభివృద్ధికి కృషి చేయాలని రైతులకు రుణాలు, ఎరువులు సకాలంలో అందేటట్లు కృషి చేయాలని ఆయన దృష్టికి తీసుకెళ్లామని అనంతరం శాలువాతో సత్కరించి పుష్పగుచుము అందజేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు శనివారపు మోహన్ రెడ్డి నిత్య పూజేశ్వర పాలకమండలి చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్, సుకూర్, తదితరులు పాల్గొన్నారు.



## నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి

– సిఎంపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల రమణయ్య




కడప మేజర్‌న్యూస్ : డిఎస్ఎఫ్ ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య విద్యార్థి సంఘ నాయకుడు సిపి నాగేంద్ర కుమార్ చేరిక ఈ సందర్భంగా సిఎంపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల రమణయ్య కండువా వేసి ఆహ్వానించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగాసమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చుకోకుండా విద్యార్థులతో యువకులతో వారి భవిష్యత్తుతో చెలగాడ మారడం అన్యాయమని ఆయన ఆవేదం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చినటువంటి హామీ మేము వచ్చిన సంవత్సరం రోజు లోను ఫీజు రివర్స్మెంట్ నూతన జాబ్ క్యాలెండర్ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పారు. వారు అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాల వస్తున్న విద్యార్థులను, యువతులను గాను ఏ ఒక్కరిని పట్టించుకోకుండా ఉండడం చాలా అన్యాయమని ఆయన వ్యక్తం ఆవేదం చేశారు. ఇప్పటికైనా విద్యార్థి రంగా సమస్యల పరిష్కారానికి నిరుద్యోగ భృతి జాబ్ క్యాలెండర్ లో అయినా విడుదల చేయాలని, ఈ సందర్భంగా విద్యార్థులు సంఘ నాయకుడు సిపి నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల కోసం నిరంతరం రాజులేని పోరాటాలు నిర్వహిస్తూ స్వతంత్రం పనిచేస్తానని తెలిపారు. ఇప్పటికైనా విద్యారంగ సమస్యల పరిష్కారం చేయకపోతే డిఎస్ఎఫ్ తరపున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో డిఎస్ఎఫ్ ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఎంపీ పార్టీ నాయకులు కుమార్ అశోక్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణం వేళ శ్రీపట్టాభిరామాలయం మూత



**వాల్మీకిపురం,మేజర్‌న్యూస్ :** వాల్మీకిపురం పట్టణంలోని శ్రీ పట్టాభిరామాల యం మంగళవారం మూత పడింది. చంద్రగ్రహణం సందర్భంగా ఉదయం గంటలకు ఆలయం మూసివేసిచంద్రగ్రహణంతరువాత సాయంత్రం 7.30 గంటలకు తిరిగి ఆలయం తెరచి శుద్ధికార్యక్రమాలఅనంతరం మూలవిరాట్టులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రికి ఏకాంత సేవ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాలలోఆలయ అధికారులు నాగరాజు, నగేష్, అర్చకులు,భక్తులు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణం ఎఫెక్ట్...

### వెల్లాల ఆలయం మూసివేత

**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** త్రేతా యుగం నాటి చరిత్ర కలిగిన వెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి ఆలయాన్ని మంగళవారం చంద్రగ్రహణం ప్రభావంతో తాత్కాలికంగా మూసివేశారు గ్రహణ సమయానికి ముందుగానే ఉదయం 9 గంటలకు గర్భగుడితోపాటు ఆలయ ప్రధాన తలుపులను అర్చకులు మూసివేశారు ఈ ఆలయంతో పాటు దేవస్థానం ఆవరణంలోని శ్రీ భీమలింగేశ్వర స్వామి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాలను గ్రహణం కారణంగా మూసి ఉంచారు గ్రహణం రోజుల్లో వాటి దోషాలు ఆలయాలపై ప్రభావంచూపకుండా అనాదిగాఆలయాలను తాత్కాలికంగా మూసి వేయడం జరుగుతోంది చంద్రగ్రహణం విడిచిన తర్వాత బుధవారం ఆలయ శుద్ధి సంప్రోక్షణ స్నానపనము స్వామివారికి ప్రత్యేక పూజలు అనంతరం ఉదయం 7 గంటల నుంచి భక్తులకు దర్శనం కల్పిస్తామని అర్చకులు తెలిపారు




# అంగన్వాడీల అరెస్ట్ దుర్మార్గం

■ ప్రభుత్వం వారిపై ఉక్కుపాదం మోపడం సమంజసమా ■ కనీస వేతనం రూ.26 వేలు అందించాల్సిందే ■ అక్రమ అరెస్ట్ లను ఖండిస్తూ నిరసన



**వేంపల్లె మేజర్‌న్యూస్:** శాంతియుతంగా తమ నిరసన తెలుపుతున్న అంగన్వాడీ కార్యకర్తలు, నాయకులను పోలిసులు అక్రమంగా అరెస్టు, హౌస్ అరెస్టులు చేయడం అత్యంత దుర్మార్గమని, ప్రజాస్వామ్య విరుద్ధమని ఏఐటియూసి ప్రాంతీయ కార్యదర్శి కొత్తకాల్వ బ్రహ్మం, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ప్రభావతి లు మండిపడ్డారు. ప్రభుత్వం వారిపై ఉక్కుపాదం మోపడం సమంజసమా! అని ప్రశ్నించారు. మంగళవారం స్థానిక నాల్గురోడ్ల కూడలిలో నిరసన తెలిపారు. న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం, వేతనాల పెంపు వంటి డిమాండ్లతో చలో విజయవాడ తదితర నిరసన తెలుపుతున్న అంగన్వాడీలను అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించడం బాధాకరమన్నారు. మహిళా ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అమానవీయంగా వ్యవహరిస్తోందని, సమస్యలనుపరిష్కారించాల్సింది పోయి అరెస్టులతో భయపెట్టాలనిచూడటంసరైందికాదని విమర్శించారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీసవేతనం రూ. 26వేలు అందించాల్సిందేనని డిమాండ్ చేశారు. అలాగే ఇతరత్రా సమస్యలుపరిష్కారంచేయాలని, లేని పక్షంలో ఉద్యమం తీవ్రతరంచేపడుతామనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలోఏఐటియూసినాయకులు లక్ష్మిదేవి, నాగేశ్వరి,లలితా, సరస్వతి, శైలజ పాల్గొన్నారు.

# వడ్డెర ముద్దుబిడ్డ లపై అగ్రవర్ణాల దాడులు

### దాడులు చేసిన వారిని పక్కదారి పట్టిస్తున్నా ఉన్నత అధికారులు



**గాలివీడు, మేజర్‌న్యూస్;** ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం చేనేత రాష్ట్ర అధ్యక్షులు, వడ్డెర రాష్ట్ర అధ్యక్షులు ఓర్సు వీర భాస్కర్‌లి మాట్లాడుతూ గాలివీడు మండలం గొపనపల్లె గ్రామం చౌటగడ్డపల్లె లోని వడ్డెర కుటుంబానికి చెందిన పందిపాటి రవణమ్మ భర్త పందిపాటి గోపాల్ అను మానం వడ్డెర కులం సభ్యులు కావున గోనపల్లె గ్రామానికి చెందిన చిలిమి, వెంకటమల్లప్పనాయుడు. రితిన్ కూమార్ నాయుడు. రెడ్డి లక్ష్మి వారు ఇంకా వారి అనుచరులు అందరూ కలిసి పందిపాటి రమణమ్మపై దాడులు చేశారు. రమణమ్మపై గొంతు మీద కాలు వేసాడు, అదే గ్రామానికి చెందిన చిలిమి రితిన్ కూమార్ నాయుడు,అనే వ్యక్తి, మన వడ్డెర కులస్తులపై దాడులు చేశారు, కావున గాలివీడు మండలం పోలిస్ స్టేషన్ ఉన్నత అధికారులు దృష్టికి తీసుకు పోయి ఎటువంటి సమాచారం లేదు, కావున మన వడ్డెరకులస్తులువడ్డెరలపైజరుగుతున్న అన్యాయాలు – ప్రధాన అంశాలు:కుల వివక్ష, దాడులు: వడ్డెర మహిళలపై దాడులు జరగడం, కుల వివక్షకు గురి కావడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఆర్థిక వెనుకబాటుతనం: సాంప్రదాయ వృత్తి కూలి పనులకు వలస పోతు వస్తున్నాము అలాగే కూలీ పనులు చేసుకునే క్రమంగా దెబ్బ తింటుండటంతో చాలామంది ఉపాధి కోల్పోతున్నారు. అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. రాజకీయంగా, ఆర్థికంగా పరోక్షంగా మీరు వెనుకబడిన వారమని అన్నారు, ఉన్నత అధికారులు దృష్టికి తీసుకుపోయి, కూటమి ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నాము..అలాగే ఎఫ్ ఐ ఆర్ చేసి నేరస్తులను కచ్చితంగా రిమోండ్ చేసి కస్టడీ లోకి తీసుకుని పందిపాటి రవణమ్మ భర్త పందిపాటి గోపాల్ వారి గాలివీడు మండలంయస్,ఐ, , సిఐ వారి కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలోని గాలివీడుమండలంవడ్డెర సంక్షేమ సంఘంమండలంఅధ్యక్షులుబండలు శ్రీనివాసులు. కార్యవర్గసభ్యులు పెద్దిరెడ్డప్ప, గోపాల్ .నంబుల పూలకుంటమండలంకన్వీనర్‌శ్రీనివాసులు, కొ కన్వీనర్‌శ్రీరాములు, వడ్డెర సంక్షేమ సంఘం యువజన నాయకులు వేణు. శ్రీనాథ్, మహేష్. జగదీష్. విష్ణు.సాయి,భరణి. గణి. తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 7న విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో టెక్నోఫిలియా ఫెస్ట్

– ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణారెడ్డి వెల్లడి



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** ఇంజినీరింగ్ విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాల మెరుగుదలకు వేదికగా పేపర్ నోవా,ప్రాజెక్ట్ ఎక్స్‌పో పలు పోటీలు – ఆకర్షణీయ బహుమతులు విశ్వం ఇంజినీరింగ్ కళాశాలలో 2026 మార్చ్ 7వ తేదీన టెక్నోఫిలియా 2026 పేరిట టెక్నికల్ ఫెస్టును ఘనంగా నిర్వహించనున్నట్లు కళాశాల యాజమాన్యం ఎం.ప్రభాకర్ రెడ్డి మరియు ప్రిన్సిపల్ డాక్టర్ డి.రమణారెడ్డి ప్రకటించారు. ఈ టెక్ ఫెస్ట్‌కు డాక్టర్ వసంత సెల్వకుమార్ మరియు డాక్టర్ బి.సురేష్ బాబు కన్వీనర్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా పలు ఆసక్తికరమైన సాంకేతిక పోటీలు నిర్వహించనున్నారు. ముఖ్యంగా పేపర్ నోవా (పేపర్ ప్రెజెంటేషన్),పోస్టర్ కాంక్లవే,క్విజ్ బైట్, డెకడే,జామ్ సెషన్,ప్రాజెక్ట్ ఎక్సపో,సి తండర్స్ వంటి ఈవెంట్లు విద్యార్థుల సాంకేతిక ప్రతిభను వెలికి తీసేలా రూపొందించబడ్డాయి. ఈ టెక్నికల్ ఫెస్ట్‌లో అన్ని ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు పాల్గొనవచ్చునని,పాల్గొనే విద్యార్థుల కోసం నమోదు ఫీజు రూ. 100 మాత్రమేగా నిర్ణయించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు టెక్నికల్ ఫెస్టులు ఎంతో ప్రాధాన్యత కలవని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలు,ఆవిష్కరణాత్మక ఆలోచన,సమస్య పరిష్కారసామర్థ్యం,బృందపని కమ్యూనికేషన్ స్కిల్స్ ని పెంపొందిస్తాయని తెలిపారు. అంతేకాకుండా,పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయడంలో టెక్ ఫెస్టులు కీలకపాత్ర పోషిస్తాయన్నారు. టెక్నోఫిలియా 2026 టెక్నికల్ ఫెస్ట్‌ను విజయవంతం చేయాలని,ఈ అవకాశాన్ని అన్ని ఇంజినీరింగ్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల యాజమాన్యం కోరింది.

## దూలంవారిపల్లె బిసి,ఎస్సీలకు పిల్టర్ వాటర్ త్రాగే అవకాశం కల్పించరా?

### రెండు నెలలుగా త్రాగు నీళ్ల కోసం ఎదురు చూస్తున్న ప్రజలు

**కలసపాడు మేజర్‌న్యూస్:** మండలంలోని తెల్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని దూలంవారి పల్లె,బిసి,ఎస్సీ కాలనిలకి సంబంధించి శుద్ధజలాలు త్రాగటానికి పిల్టర్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసినపటికి గత నెల రోజుల క్రితం నుండి త్రాగే నీటి సరఫరా నిలిచి పోయిన విషయం తెలిసిందే. గత నెల రోజుల నుంచి త్రాగటానికి సుద్ధినీటినీ స్థానిక ప్రజలు ఎన్ని సార్లు అధికారుల దృష్టికి తీసుక వచ్చి నప్పటీకి అదికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు తమ గోడు వెల్లడిచేస్తున్నారని,ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి సుద్ద జలములను మాకు అందించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి అధికారులు వెంటనే స్పందించి సుద్ద జలములను ఎస్సీ ,బీసీ, కాలనీ ప్రజలకు వెంటనే ఫిల్టర్ వాటర్ సౌకర్యం కల్పించిఆదుకోవాలనిస్థానికప్రజలు వాపోతున్నారు ఒక నెల రోజులుగా త్రాగునీటి కోసం చాలా ఇబ్బందులు పడుతూ ఫిల్టర్ వాటర్ కోసం కలసపాడుబాలాయపల్లెగ్రామాలకు వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఇప్పటికైనా సంబంధిత అధికారుల ద్వారా ఎస్సీ, బీసీ, కాలనీల ప్రజలకు శుద్ధజలాలుత్రాగు నీరును అందించి ఆదుకోవాలని స్థానిక రెండు గ్రామాల ప్రజలు ప్రభుత్వ అధికారులను కోరుచున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించివాటర్‌ప్లాంట్‌మరమ్మతులుచేసి త్రాగునీటి సమస్యను గురించి ఆదుకోవాలని వారు కోరారు.



# రైలు నిలుపుదల కోసం చొరవ చూపండి సార్..!

– మండలంలో రైల్వేకి పూర్వ వైభవం కోసం కృషి – ఎజిఎం వినతి పత్రం అందజేసిన రాచూరి మురళి



**నందలూరు మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాజంపేట పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ సూచనల మేరకు నందలూరు రైల్వే స్టేషన్ కన్సల్టేటివ్ మెంబర్ రాచూరి మురళి విశాఖ పట్టణం నందు గల సౌత్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ వారి కార్యాలయం నందు డిప్యూటీ జనరల్ మేనేజర్ వై బాలాజీ కిరణ్ ని మంగళ వారం నాడు విశాఖపట్నం నందు నూతనంగా ఏర్పడినటువంటి సౌత్ కోస్ట్ రైల్వేజోన్ కు గుంటకల్ డివిషన్ లో ఉన్నటువంటి నందలూరు రైల్వే స్టేషన్ నుండి నందలూరు మండల ప్రజలు మరియు ఉమ్మడి కడప జిల్లా ప్రజల నుండి శుభాకాంక్షలు తెలపడం జరిగింది . అలాగే డిప్యూటీ జనరల్ మేనేజర్ సౌత్ కోస్ట్ రైల్వే వై బాలాజీ కిరణ్ తో నందలూరు రైల్వే స్టేషన్ చాలా ప్రాచీనమైనటువంటి రైల్వే స్టేషన్ అని, నందలూరు రైల్వే స్టేషన్ లో రైల్వే స్థలము దాదాపుగా 300 ఎకరాలు పైచిలుకు ఉన్నదని, ఈ రైల్వే స్టేషన్ లో గతంలో రైల్వేకు సంబంధించి నటువంటి ప్రతి డిపార్టుమెంటు ఉండేదని ప్రస్తుత పరిస్థితులలో నందలూరు రైల్వే స్టేషన్ కు రైల్వే పరంగా పూర్తిగా విలువలు తగ్గిపోయాయి అని, కనీసం రైల్వే ఉద్యోగస్తులు మరియు రైల్వే పెన్షనర్లు వారి యొక్క రైల్వే పాసులు ఉన్నా కూడా కనీసం ప్రయాణానికి నోచుకోలేని స్థితిలో ఉన్నారని వివరించడం జరిగింది. హైదరాబాద్ మరియు చెన్నై నగరాలకు వెళ్లాలంటే చాలా తీవ్రమైనటు వంటి ఆర్థిక భారం తో కడపకు వెళ్లాలంటే 40 కిలోమీటర్లు రాజంపేటకు వెళ్లాలంటే 15 కిలో మీటర్లు ప్రయాణం చేసి రైలు ఎక్కవలసి వస్తున్నది అలాగే నందలూరు మండల ప్రజలు అలాగే విద్యార్థులు ఉన్నత చదువుల కోసం హైదరాబాద్ మరియు చెన్నై నగరాలకు వెళ్లాలంటే తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తున్నదని మరియు రోగులు మెరుగైన వైద్యం కోసం ఏదైనా మంచి హాస్పిటల్ కి వెళ్లాలంటే ఈ యొక్క ట్రైన్ స్టాపింగ్స్ లేక పోవటం వలన రైలు మార్గం గుండా వెళ్లలేని స్థితిలో ఉన్నారని కనుక హైదరాబాద్ కు వెళ్లే 12798- 12797 (చిత్తూరు- కాచిగూడ, కాచిగూడ–చిత్తూరు)మరియు 12163- 12164( ముంబై - చెన్నై, చెన్నై- ముంబై) ట్రైన్ల స్టాపింగ్ ఇవ్వవలసిందిగా కోరడమైనది.అలాగే నందలూరు రైల్వే స్టేషన్ నుండి 1 కిలో మీటర్ దూరములో బహుదానది ఉన్నదని ఇక్కడ అనునిత్యం స్వచ్ఛమైన మంచి నీరు లభ్యమవుతుంది కనుక ఇక్కడ దూర ప్రాంతాల నుండి వచ్చే ట్రైన్లకు వాటర్ ఫిల్లింగ్ సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేయడం జరిగినది మరియు అలాగే మైసూర్ నుండి రేణిగుంట వారంతపు ట్రైన్ నంబర్ 22135 -22136 మైసూరు నుండి రేణిగుంటకు ఉదయం ఏడు గంటలకు వస్తున్నది తిరిగి ఈ ట్రైన్ సాయంత్రం ఐదు గంటలకు రేణిగుంట లోనే ఉండి మైసూర్ కు బయలుదేరుతున్నది కనుక ఈ ట్రైన్ ప్రయాణాన్ని కడప వరకు పొడిగించవలసినదిగా కోరడమైనది ఎందుకనగా కడప నుండి బెంగళూరు డైరెక్ట్ ట్రైన్లు లేవు ఈ ట్రైన్ కడప ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడతుందని ఎప్పటినుండో కడప బెంగుళూరు ట్రైన్ల రాకపోకల కోసం కడప జిల్లా ప్రజలు ఆశతో ఎదురుచూస్తూ ఉన్నారని చాలామంది కడప జిల్లా నుండి కొన్ని వేలమంది యువత సాఫ్ట్వేర్ ఉద్యోగాలు బెంగుళూరులో చేస్తున్నారు యువత కు ఈ యొక్క ట్రైన్ ప్రయాణం కడప వరకు పొడిగించడం వలన వారి ప్రయాణ కష్టాలను తీర్చవలసినదిగా రాచూరి మురళి కోరడం జరిగినది. ఇందుకుగాను సౌత్ కోస్ట్ రైల్వే డిప్యూటీ జనరల్ మేనేజర్ వై బాలాజీ కిరణ్ మాట్లాడుతూ సౌత్ కోస్ట్ రైల్వే మరియు సౌత్ సెంట్రల్ రైల్వే లు త్వరలో జరగబోయేటువంటి ఆఫిషియల్ హైయర్ ఆఫీసర్స్ మీటింగ్ నందు ఈ అంశాలు కచ్చితంగా ప్రతిపాదించి నందలూరు రైల్వే స్టేషన్ లో హైదరాబాద్ మరియు చెన్నై నగరాలకు వెళ్లేటువంటి ట్రైన్ల యొక్క స్టాపింగ్ (ఎక్స్పరిమెంట్ స్టాపేజ్ కింద) కచ్చితంగా ఇస్తామని హామీ ఇవ్వడం జరిగినది నందలూరు రైల్వే స్టేషన్ ను వివిధ అంశాల పైన పరిగణలోకి తీసుకొని నందలూరు రైల్వే స్టేషన్ ను అభివృద్ధి పరంగా తీసుకువెళతా మని చెప్పడం జరిగినది. ఇందుకుగాను నందలూరు రైల్వే స్టేషన్ కన్సల్టేటివ్ మెంబర్ రాచూరి మురళి సౌత్ కోస్ట్ రైల్వే డిప్యూటీ జనరల్ మేనేజర్ వై బాలాజీ కిరణ్ కి కృతజ్ఞతలు తెలపడం జరిగినది.

# హిందువుల ఐక్యత చాటి చెబుదాం

– సామాజిక సమరసతప్రముఖ్, శ్రీ రవీంద్ర నాథ్ రెడ్డి



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** ప్రతి హిందువు, హిందూమత్వాన్ని చాటిచెప్పి గ్రామ గ్రామాన హిందువుల ఐక్యత కోసం పాటుపడాలని విభాగ్ సామాజిక ప్రముక్ రవీంద్రారెడ్డి తెలిపారు సిద్ధవటం మండలంలోని మాధవరం గ్రామం, రోడ్ నెంబర్ 17 నందు సీతారాముల ఆలయ ప్రాంగణంలో మంగళవారం సాయంత్రం హిందూ సమాజ సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందూ సద్భావన సదస్సుకు హిందువుల ఐక్యత కోసం ప్రతి హిందువు హిందూ మతాన్ని గ్రామ గ్రామాన తీసుకెళ్లాలని,80 శాతం హిందువులు ఉన్న భారతదేశంలో హిందువులు నిర్భయంగా తిరుగుతున్నారా అంటూ ఆయన తెలిపారు కొన్ని హిందూ సంప్రదాయంగా జరిగే కార్యక్రమాలకు కొంతమంది ఆటంకం కలిగిస్తున్నారని తెలిపారు సద్భావన సదస్సు ఒంటిమిట్ట ఖండ ప్రముక్, మామిడి రమణారెడ్డి మాట్లాడుతూ, హిందువుల ఐకమత్యాన్ని గ్రామ గ్రామాన తీసుకెళ్లి సమగ్ర, కార్యచరణ రూపొందించి మన ఐక్యతను చాటుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అన్ని సామాజిక వర్గాల పెద్దలు పాల్గొన్నారు.



# ధర్నా చేస్తే అరెస్టులా?

■ అంగన్వాడి టీచర్లను అరెస్టు చేయడము సిగ్గుచేటు.. ■ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు భైరవ ప్రసాద్




**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** ఏపీ అంగన్వాడి మరియు హెల్పర్స్ న్యాయమైన కనీస వేతనాలు కొరకు విజయవాడలో శాంతియు తంగా ధర్నా చేస్తుంటే తెల్లవారుజామున మహిళలు అని కూడా చూడకుండాఅంగన్వాడీ నాయకులను, అంగన్వాడీ టీచర్లను, ట్రేడ్ యూనియన్ నాయకులను అరెస్టు చేయడం దుర్మార్గమని పోరుమామిళ్ల మండలం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు భైరవ ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం పోరుమామిళ్లలోని సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద అరెస్ట్ అయినటువంటి వారిని వెంటనే విడుదల చేయాలని, అలాగే అంగన్వాడి వర్కర్లు హెల్పర్లకి కనీస వేతనాలుకల్పించాలనిధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భైరవ ప్రసాద్ మరియు సిఐటియు నాయకులు సోమయ్యలు మాట్లాడుతూ తమ న్యాయమైనటువంటి కనీస వేతనాలుజీతాలు, కోరికలనుశాంతియుతంగా విజయవాడ అలంకార్ సెంటర్లో ఈనెల రెండవ తేదీ పెద్ద ఎత్తున ధర్నా చేయడం జరిగింది. ఉద యం నుంచి సాయంకాలం కాలం 5 గంటల వరకు ధర్నా చేసి అనంతరం అదే టెంట్లో నిద్రిస్తుండగా తెల్లవారు జామున పోలీసులు దుర్మార్గంగా మహిళలు అని కూడచూడకుండా అరెస్టు చేయడం ఈ ప్రభుత్వానికి, పోలీసులకు సిగ్గుచేటని వారన్నారు. మహిళలు మహారాణులని చంద్రబాబు నాయుడు అంటూఉంటారు. అలాంటి చంద్రబాబు నాయుడు మహిళలపై దాస్టికంగా అరెస్టు చేయడం దుర్మార్గం అన్నారు. కూటమి ప్రభుత్వానికి మహిళల పట్ల ఎంత గౌరవం ఉందో దీనిని బట్టి చూస్తే అర్థమవుతుంది అని విచారం వ్యక్తం చేశారు. అంగన్వాడి లీడర్లను వర్కర్లను సిఐటియు నాయకులను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షం అయితే పెద్ద ఎత్తున అసెంబ్లీ ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు లీడర్లు జ్యోతిమ్మ నగిరి.రేణుకాదేవి, ఫాతిమా, సుహాసిని ,రమాదేవి సిఐటియుమండలనాయకులుఆలీభాష, కుసులూరు రవి బీబీ ,సమీరా తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శ



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని బెస్తవీధిలో నివాసం ఉంటున్న సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ గుండ్లూరు అబ్దుల్ ఖాదర్ (93) అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి రితీష్ రెడ్డి వారిస్వగృహానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢసానుభూతినితెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జరోసన్న మండల నాయకులు పాల్గొన్నారు.

# జాబ్ మెళా ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు

సాయి డిగ్రీ ప్రిన్సిపాల్ ముత్యాల పెంచలయ్య



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో ఆంధ్ర రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి ఆధ్వర్యంలో స్థానిక టిడిపి ఇన్చార్జి కడప అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి వారి ఆదేశాల మేరకు 2026 మార్చి 5వ తేదీ గురువారం ఉదయం 8 గంటల నుంచి శ్రీ సాయి డిగ్రీ , పీజీ కళాశాల నందు వారి సహకారంతో సాయి నగర్, రైల్వే కోడూరు నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నారు.2026ఫిబ్రవరి 26 తేదీన ముఖ్య అతిథులుగా విచ్చేసి ముక్క రూపానంద రెడ్డి చేతుల మీదుగా జాబ్ మేళా పోస్టర్నుఆవి ష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో చదువుకుని ఖాళీగా ఉన్నటు వంటి నిరుద్యోగ యువత కోసం శ్రీ సిటీ, మేన కూరు సెజ్ , ఈఎంసి క్లస్టర్, తిరుపతి, చెన్నైలోని 15 బహుళ జాతీయ కంపెనీలలో 630 పైగా ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహిం చబడును. కావున ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగపర్చు కోవాలన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని పదవ తరగతి లేదా ఇంటర్మీడియట్ లేదా ఐటిఐ లేదా డిప్లమా లేదా ఏదైనా డిగ్రీలో లేదా పీజీలో ఉత్తీర్ణత అయిన యువతి యువకులు ఈ జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని వారు ఒక ప్రకటనలో తెలియజేశారు.ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతీ యువకులు క్రింద తెలుపబడిన రిజిస్ట్రేషన్ లింక్ లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసు కోవలెను మరిన్ని వివరాలకు 9052717078, 9988853335 ఈ మొబైల్ నెంబర్లను సం ప్రదించగలరని వారు సూచించారు.ఈ కార్యక్ర మంలో ముక్కా వరలక్ష్మమ్మ, సాయి డిగ్రీ ప్రిన్సి పాల్ ముత్యాల పెంచలయ్య తో పాటు వేణు గోపాల్ రెడ్డి, ఆర్. లోకనాథం,జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి, క్రాంతి, ఈ ఎస్సీ కోఆర్డినేటర్ ,ఏపీ ఎస్ ఎస్ డి సి స్థానిక ప్రజా ప్రతినిధులు తదిఊ పాల్గొన్నారు.

# చంద్రగ్రహణం కారణంగా ఒంటిమిట్ట కోదండ రామాలయం మూసివేత



**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్;** భారతదేశంలోనే రెండవ అయోధ్యగా వీరాజిల్లుతున్న ఏకశిలా నగరంఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి దేవాలయం మంగళవారం చంద్ర గ్రహణం కారణంగా మూసేశారు. ఆలయ టీటీడీ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ సమక్షంలో ఉదయం 9 గంటలకు గర్భాలయం, అంతరాలయం, ఆలయ ప్రధాన గోపురం ద్వారాలు ముసి, ముద్రణ వేశారు. తిరిగి రాత్రి 7 గంటలకు ఆలయ శుద్ధి అనంతరం భక్తులను స్వామి దర్శనానికి అనుమతించనున్నట్లు ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ తెలిపారు.

# మోహిని అలంకారంలో శ్రీవారు భక్తులకు దర్శనం




**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ మండల పరిధిలోని లక్ష్మీ పాలెం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా నాలుగవ రోజు ఆలయ వేద పండితుల మంత్రోత్సవాల నడుమ స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించిన అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు . భక్తులకు పురోహితులుపూజా కార్యక్రమాలు నిం ర్వహించి ఉదయం గ్రామోత్సవం నిర్వహిం చారు. అనంతరం సాయంత్రం స్వామివారి ఉత్సవాల్లో భాగంగాగరుడ వాహనంపై శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారు గ్రామోత్సవం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని భక్తులు గ్రామోత్సవ సందర్భంగా దేవతామూర్తులను దర్శించుకొని స్వామివారికి వారు పోసి కాయ కర్పూరం సమర్పించారు. భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామి వారిని దర్శించుకున్న భక్తులుబద్వేల్ మండలంలోని లక్ష్మీ పాలెం గ్రామంలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి వార్షికోత్సవాలు అంగరంగ వైభవంగా కనుల పండుగ జరుగు తున్నాయి ఈ ఏడాది గతంలో ఎన్నడూ జరగని విధంగా వేడుకలు జరుగుతుండడంతో రాష్ట్ర నలు మూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారి దర్శనానికి విచ్చేస్తున్నారు మంగళవా రం స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మెంటా రాఘవయ్య గారి కుటుంబ సభ్యులుస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం ఉత్సవాలను ఘనంగా జరిపించారు . రాత్రి గరుడ వాహనంపై శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారిని పూలతో అలంకరించి భక్తుల దర్శనం అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు గ్రామోత్సవం వెంట ఒకవైపు మంగళ వాయిద్యాలు మరోవైపు కడపకు చెందిన శ్రీ కోదండ రామయ్య చెక్కభజన కోలాట బృందం వారు సందడి చేస్తూ భక్తులకు వినోదాన్ని కలిగించారు వందల సంఖ్యలో పాల్గొన్న భక్తులకు స్వామి దర్శనం ఎటువంటి అంతరాయం కలగకుండా బద్వేల్ పట్టణ పోలీసు వారు బందోబస్తు నిర్వహించి అందరికీ స్వామి దర్శనం కలిగేటట్లు చేశారు బుధవారము రాత్రి శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం మరియు పాట కచేరి ఏనుగు వాహనంపైస్వామివారిగ్రామోత్సవముకనుల పం డుగ జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చ కులు మొగదలై భరద్వాజ భక్తులకు విన్నవించారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చాటకొండు సత్య సంజీవకుమార్‌ఆలయధర్మకర్తలు కర్ణమడ కలబీనా మెంటా ప్రసన్న కిరణ్ కుమార్ నల్లి వీరమ్మ సం పతివెంకటసుబ్బయ్యఆనుగుండిఓబులేసు మద్యారి లక్ష్మమ్మ ఒంటి పేరయ్య నాగయ్య గారి సిద్దమ్మ గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పన్నులు సమయానికి చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలి

### ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు పిలుపు



**చెన్నూరు మేజర్‌న్యూస్:** చెన్నూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రభుత్వం నిర్దేశం చిన విధంగా టాక్స్, నాన్-టాక్స్ వసూళ్లు నిర్వహించబడుతున్నాయని ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు తెలిపారు.గ్రామ అభివృద్ధి కార్యక్ర మాలు సమర్థవంతంగా అమలుకావా లంటే పంచాయతీల ఆర్థిక వనరులు బలపడటం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు.గ్రామ పంచా యతీ సిబ్బంది గృహ పన్ను,నీటి పన్ను, వ్యాపార లైసెన్స్ ఫీజులు ఇతర నాన్-టాక్స్ వసూళ్ల కోసం ఇంటింటికి వెళ్లి వసూళ్లు చేపట్టనున్నారని తెలిపారు.కాబట్టి ప్రతి గ్రామస్తుడు తమకు విధించిన పన్నులను సమయానికి చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని వినయపూర్వకంగా కోరారు. గ్రామాల్లో పారిశుధ్యం,తాగునీటి సరఫరా,వీధి దీపాల నిర్వహణ,కాలువల శుభ్రత,మౌలిక వసతుల అభివృద్ధి వంటి పనులు పంచాయతీ ఆదాయంతోనే కొనసాగుతాయని స్పష్టం చేశారు.అందువల్ల పన్నులు చెల్లించడం ప్రతి పౌరుని బాధ్యతగా భావించాలని సూచించారు. అలాగే గ్రామ సర్పంచులు,వార్డు సభ్యులు,ఇతర ప్రజా ప్రతినిధులు పంచాయతీ సిబ్బందికి పూర్తి సహకారం అందించి వసూళ్లు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజల సహకారంతో చెన్నూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు ఆర్థికంగా బలోపేతం చెంది అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాయని ఎంపిడిఓ ఆశాభావం వ్యక్తం చేశారు.

# మత్స్య శాఖ భూములను కాపాడండి సార్




**రాజంపేట, మేజర్‌న్యూస్;** రాజంపేట మండలం బలిజపల్లి గ్రామంలో ఉండే మత్స్యశాఖ భూమి దాదాపు 5 ఎకరాలు పైన ఉంటుంది. ఇందులో చేప పిల్లలను సాకి రైతులకు మరియు చెరువులకు సరఫరా చేయాలనే సదుద్దేశంతో ప్రభుత్వం 50 సంవత్సరముల క్రితమే ఐదు ఎకరంలో భూమి కేటాయించబడినది. గతంలో అప్పుడప్పుడు చేప పిల్లలను సాకి రైతులకు, చెరువులకు సప్లై చేస్తూ ఉండేవారు. కానీ 20 సంవత్సరముల నుంచి అందులో ఎలాంటి చేప పిల్లలను సాకటం లేదు. అందువలన అక్కడ ప్రభుత్వం నిఘా లేకపోవడం వలన, మత్స్య శాఖ సంబంధించిన దాదాపు రెండు ఎకరంల భూమి కొందరు ఆక్రమించుకొని, కొందరు గృహ నిర్మాణాలు చేపట్టడం జరిగినది. మరికొందరు ఆక్రమించు కున్న భూమిని తమ స్వ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నారు. దాదాపు ఆరు నెలలు ముందు బలిజపల్లి హరిజనవాడలో ఉండే బిజెపి దళిత కార్యకర్తలు రోడ్డు పక్కన భారత ప్రధాని మోదీ గారి ఆశయ సాధన కోసం బిజెపి జెండాను ఎగరవేయడం జరిగినది. ఈమధ్య ఆ జండా చుట్టూ రాబోవు బలిజపల్లి గంగమ్మ జాతర ను దృష్టిలో ఉంచుకొని ప్రజా సౌకర్యార్థం ఆ చుట్టు పక్కల రాళ్లు, కంపచెట్లు తీసి శుభ్రం చేయడం జరిగినది. కానీ కొంతమంది దళిత బిజెపి వ్యతిరే కులు రాజంపేట మత్స్య శాఖ వారికి ఫిర్యాదు చేసి 3-2-26 తేదీ సాయంకాలము దాదాపు 5గం :ల సమయంలో, ఈ స్థలము ప్రభుత్వం భూమి అని,ఇక్కడ ఎవరు ఏమి చేయకూడదని, భారతీయ



జనతా పార్టీ జెండా పక్కన మత్స్య శాఖ వారు బోర్డు పెట్టడం జరిగినది. ఈ విషయంలో బిజెపి రాష్ట్ర జోనల్ ఇన్చార్జి మొగరాజు రమణయ్య స్పందిస్తూ, మేము ఎప్పటినుంచో ఈ భూ ఆక్ర మములను నిరోధించవలసినదని కోరుచున్నామని, ఈ విషయం మత్స్య శాఖ అధికారులు ఏమి పట్టించుకోకుండా, కేవలం బిజెపికి వ్యతిరేకంగా బోర్డు పెట్టడం,చాలా అన్యాయమని, మీరు అన్ని ఆక్రమణలను తొలగించి, ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా కాపాడవలసిందని కోరుతూ, దానికి మేము కూడా సపోర్ట్ చేయగలమని, అలాకాని పక్షంలో ఆక్రమణ తిరిగి స్వాధీనం చేసుకోకపోతే బిజెపి జండా దగ్గర నాటిన నోటీసు బోర్డు ను తీసివేయాల్సింద కోరుతూ, అలా కాని పక్షంలో ఈ విషయాన్ని బిజెపి పార్టీ జాతీయ స్థాయి వరకు తీసుక పోగలమని తెలియజేయడమైనది. ఈ సమావేశంలో రాజంపేట బిజెపి పట్టణ అధ్యక్షులు వి.వి రమణ, ఉపాధ్యక్షులు వై రమణ, ధనాసి రమణ, ధనాసి నర్సింహులు, రంపా శ్రీనివా సులు,శ్రీనాథ్ తదితరులు పాల్గొనడం జరిగినది.

# హామీలు అమలు చేయాలని ధర్నా



**పులివెందుల మేజర్ న్యూస్:** హామీలు అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు ధర్నా చేపట్టారు. మంగళవారం విజయవాడలోని అంగన్వాడి కార్యకర్తలు టీచర్లు ధర్నా చేపట్టారు అంగన్వాడీ కార్యకర్తలకు సంఘీభావంగా పులివెందులలోని అంగన్వాడి వర్కర్లు మంగళవారం అంబకపల్లె రోడ్డు లోని మినీ సెక్రటేరియట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేతనాల పెంపుదలతో పాటు అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా చేపట్టడం జరిగిందన్నారు చంద్రబాబు హామీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు

# అనుమతులు లేని ప్రైవేటు క్లినిక్ సీజ్

### డాక్టర్ పి.ఓబులేసు

**చాపాడు మేజర్ న్యూస్ :** చాపాడు మండలంలోని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వెదురూరు సచివాలయంలో నరహరిపురం క్రాస్ రోడ్డు లో సచివాలయం దగ్గర అనధికారికంగా నిర్వహిస్తున్న క్లినిక్ ను బద్వేలు డిప్యూటీ డియంహెచ్ ఓ డాక్టరు మల్లేష్ ఆదేశాల మేరకు నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ పి.ఓబులేసు క్లినిక్ లో సోదాలు నిర్వహించిన అనంతరం ప్రస్తుతం క్లినిక్ సంబంధించిన అనుమతులు లేవని గుర్తించి వెంటనే క్లినిక్ ను సీజ్ చేసినట్లు వైద్యాధికారి డాక్టర్ పి.ఓబులేసు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య, సూపర్ వైజర్ ప్రసాద్ ,యం ఎల్ హెచ్ పి ఫర్హాట్ అంజుమ్,ఎ ఎన్ యం లక్ష్మీ, ఆశా కార్యకర్త లక్ష్మీదేవి, క్లినిక్ సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు..



# క్రీడాకారులు ప్రోత్సహించండి

### యల్లటూరు శ్రీనివాసరాజు



**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేట క్రీడాకారులు జాతీయస్థాయిలో పతకాలు సాధించడం గర్వకారణమని రాజంపేట జనసేన పార్టీ పార్లమెంటు ఇన్చార్జి యల్లటూరు శ్రీనివాసరాజు తెలియజేశారు. జి.ఎం.సి క్లబ్ లోని ద్రోణాచార్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల ఒకటవ తేదీన గుంటూరులో జరిగిన జాతీయస్థాయి టైక్వాండో పోటీలలో పతకాలు సాధించిన క్రీడాకారులను మంగళవారం ఆయన యల్లటూరు భవన్ నందు అభినందించి పతకాలు, సర్టిఫికెట్లు అందజేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. రాజంపేట నుండి ఎనిమిది మంది క్రీడా కారులు పోటీలో పాల్గొనగా 5 మంది బంగారు పతకాలు, ముగ్గురు రజత పతకాలు సాధించారు. వీరిలో కె.సాయి, కె.వెంకట్ వినయ్ కుమార్, ఎం.రామ్ నరసింహ రితేష్, వై.పెంచల్ ప్రభాస్, టీ.గోకుల్ చౌదరి బంగారు పతకాలు సాధించగా.. ఎం.లోకేష్, ఎం.పూర్దేష్, కె.హేమంత్ లు రజత పతకాలు సాధించారు. వీరిని యల్లటూరు శ్రీనివాసరాజు ఘనంగా సన్మానించి స్వీట్ బాక్సులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ సాధన వలన ఆత్మరక్షణ, ఆరోగ్యంతో పాటు జీవితంలో క్రమ శిక్షణ అలవడుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేసిందని, క్రీడాకారులకు క్రీడా కోటా ద్వారా ఉన్నత చదువులు, ప్రభుత్వ ఉద్యోగాలలో మెరుగైన అవకాశాలు లభిస్తా యన్నారు. క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దుతున్న మాస్టర్ బి.సునీల్ ను ప్రత్యేకంగా అభినందించారు. క్రీడాకారులకు ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోచ్ లు టీ. చంద్రశేఖర్,కె.గంగారామ్,క్రీడాకారుల తల్లిదం డ్రులు శివ, కృష్ణ, వెంగల్ రావు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పనిచేసే ప్రదేశంలో భద్రతను పెంపొందించడానికి జాతీయ భద్రతా దినోత్సవం

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** జాతీయ భద్రతా దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 4న నిర్వహించబడుతుంది. భద్రత, ఆరోగ్యం, వాతావరణం అంశాలపై కార్మికుల్లో అవగాహన కల్పించడం కోసం ఈ దినోత్సవం జరుపుకుంటారు. సాధారణంగా ప్రతియేటా పరిశరమల్లో మార్చి 4న మొదలై మార్చి 10 వరకు జాతీయ భద్రతా వారోత్సవాలు జరుపుకుంటారు.

చరిత్ర...పారిశ్రామిక కేంద్రమైన ముంబైలో 1962లో జరిగిన రాష్ట్ర కార్మిక శాఖామంత్రుల సమావేశంలో ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన ఆంశాలమీద చర్చ జరిగింది. ప్రమాదాల పట్ల కార్మికులలో అవగాహన పెంచేందుకు ప్రభుత్వం నుండి ఒక సంస్థ అవసరమని ఆ సభలో పాల్గొన్న వారు సూచించారు. 1965, డిసెంబరు నెలలో ఢిల్లీలో జరిగిన పారిశ్రామిక భద్రత తొలి సమావేశంలోకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ఇతర సంస్థలు పాల్గొని జాతీయ, రాష్ట్రస్థాయిల్లో భద్రతామండలి ప్రారంభించాలని నిర్ణయించారు. 1966, మార్చి 4న కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ భద్రతామండలి ఏర్పడింది. మండలి ప్రారంభమయిన మార్చి 4న ప్రతి సంవత్సరం జాతీయ భద్రతా దినోత్సవం జరుపబడుతుంది.

లక్ష్యం...పనిచేసే ప్రదేశంలో భద్రతను పెంపొందించడానికి ప్రతిఏటా మార్చి4 న జాతీయ భద్రతా దినోత్సవాలను నిర్వహిస్తారు. ఇందులో భాగంగా "నేషనల్ ఆక్యుపేషనల్ సేఫ్టీ అండ్ హెల్త్ క్యాంపేన్" మార్చి 4 నుండి వారంరోజులు చేపట్టతారు. ఉద్యోగులు, సామాన్య ప్రజలు తమ జీవనవిధానంలో, వృత్తుల్లో భద్రత, ఆరోగ్య రక్షణను ఒక అంతర్గత భాగంగా మలుచుకునేలా చేయడం ఈ క్యాంపెన్ లక్ష్యం.భారత ప్రభుత్వం, శ్రామిక మంత్రిత్వ శాఖ(లేబర్ మినిస్ట్రీ) 1966 మార్చి4వతేదీన జాతీయ భద్రతా మండలి(నేషనల్ సేఫ్టీ కౌన్సిల్)ని స్థాపించింది. భద్రత, ఆరోగ్యం పర్యావరణాలపై అవగాహన పెంపొందించడం ఈ మండలిలక్ష్యం.సమావేశాలు,శిక్షణా కార్యక్రమాలు, సెమినార్లతోపాటుసేఫ్టీఆడిట్లు వంటి కార్యక్రమాలను ఈ మండలి నిర్వహిస్తుంది.భద్రతా మండలి




అధ్వర్యములోనే " రహదారి భద్రతా దినోత్సవాలు , అగ్నిమాపక వారోత్సవాలు , ప్రపంచ పర్యావరణ దినోత్సవాలు " నిర్వహిస్తారు .ప్రతిరోజూ పత్రికల్లో కనిపించే వార్త రోడ్డు ప్రమాదం . మన దేశములో ప్రతియేటా దాదాపు 60 వేల మంది లక్షమంది వరకు రోడ్డు ప్రమాదాలకు గురుయై మరణించడం ,తీవ్రముగా గాయపడడం జరుగుతున్నది . ఈ రోడ్డుప్రమాదాలలోఅత్యధికంమానవ తప్పిదాలవల్ల జరుగుతున్నవే. వాహనదారులు అతివేగంగా నడపడం , రహదారుల మీద నడిచేవారు చూపే నిర్లక్ష్యం వంటివి ఈ ప్రమాదాలను సృష్టిస్తున్నాయి. వీటితో పాటుగా కర్మాగారాలలో జరిగే ఇతర ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు వంటివి నిత్యం సంభవిస్తున్నాయి. పనిచేసేందుకు వెళ్ళినవారు తిరిగి క్షేమంగా ఇండికి వస్తారో ఆ రారో అన్నఆందోళనతోకుటుంబ సభ్యులు బతకాల్సి వస్తుంది. కుటుంబ పెద్దకు ప్రమాదము జరిగినా .. ప్రమాదము లో మరణించినా ఇక ఆ కుటుంబము మొత్తము కోలుకోనివిధంగా దెబ్బతుంటుంది. అందుకే ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా భద్రతను పాటించాలి . ప్రరి కార్మికుడూ తాను తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకుంటే , సూచించిన పద్దతులను పాటిస్తే ప్రమాదాలు సంభవించవు . స్వాతంత్రం రాకముందు మన దేశములో పారిశ్రామికీకరణ అంతంత మాత్రమే , ఆ తరువాత పెరిగిన పరిశ్రమలతో పాటు ప్రమా దాలూ పెరగడం మొదలైనది.ప్రముఖ పారిశ్రామిక కేంద్రము ముంబై లో కార్మికుల భద్రత గురించి చర్చ 1962లో మొదలైనది . 1962 లో జరిగిన రాష్ట్ర కార్మిక శాఖామంత్రుల సమావేశములో ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన ఆంశాలమీద చర్చ జరిగింది . ప్రమాదాల పట్ల అప్రమత్తత పెంచాలంటే ప్రచారము అవసరమని , అందుకు దానిని నిర్వహించడానికి , కార్మికులలో భద్రతపట్ల అవగాహన పెంచేందుకు ప్రబుత్వపరంగా ఒక సంస్థ అవసరమని గుర్తించారు . ఆ తర్వాత పారిశ్రామిక భద్రత మీద తొలి సమావేశము 1965 లో ఢిల్లీ లో నిర్వహించారు . కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు , కార్మిక సంఘాలు , ఉద్యోగ సంఘాలు , పలు సంస్థలు పాల్గొన్న ఆ సభలో జాతీయ,రాష్ట్రస్థాయిల్లోభద్రతామండలి ప్రారంభించాలని నిర్ణయించారు . డిసెంబర్ లో ఆ సమావేశము జరుగగా మార్చి 04 -1966 న జాతీయ భద్రతామండలి రూపు దిద్దుకున్నది . కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ కింద పనిచేసే ఆ మండలి ప్రారంభమయిన మార్చి 04 నే జాతీయ భద్రతా దినోత్సవం గా జరపాలని నిర్ణయించారు . ఆ రోజు నుండి వారం రోజులు పాటు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తారు . స్వతంత్ర ప్రతిపత్తి కల్గిన ఈ సంస్థ భద్రత , ఆరోగ్యము , పర్యావరణ అంశాలను దేశములోని వివిధ ప్రాంతాలకు చేరవేయడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది. పారిశ్రామిక రంగానికి చెందిన వారినందరినీ ఇందులో భాగస్వాములను చేయడం రెండవ లక్ష్యము . భద్రత కల్పించడంలో ప్రతి ఒక్కరూ తమవంతు పాత్రను గుర్తెరిగి అనుసరింప చేసేందుకు ఈ సంస్థ కృషిచేస్తుంది.ప్రతి పనిలోను ఏదో ఒక ప్రమాదముపొంచివుంటుంది.కొన్నిరకాల ప్రమాదాలు ముందుగా పసిగట్టలేము . కాని ప్రమాదాలలో అధికశాతము అజాగ్రత్తవల్ల సంభవించినవే . అవి రహదారి ప్రమాదాలైనా , పారిశ్రామిక ప్రమాదాలైనా ఒకటే . నానాటి ప్రమాదాల సంఖ్య పెరుగున్నందున పారిశ్రామిక , రహదారి భద్రతల మీద దృష్టి పెంచారు . ప్రాణనష్టం అధికం గా ఉన్న ఈ రంగాలతో పాటు అగ్ని ప్రమాదాల నివారణ గురించి కూడా ప్రచారము నిర్వస్తారు . పారిశ్రామికవేత్తలు కల్పించాల్సిన భద్రతా ఏర్పాట్లు , కార్మికులు పాటించాల్సిన జాగ్రత్తలును వివరించి , వాటిని అమలుజరిగేలా ప్రచారాన్ని భద్రతా వారోత్సవ సందర్భముగా నిర్వహిస్తారు.

# కుటుంబ సమేతంగా చూడదగిన చిత్రం 'విధాత'




- మార్చి 5న ఏపి,తెలంగాణ రాష్ట్రాల థియేటర్లలో విడుదల
- ప్రేక్షకులను ఆకట్టుకునే అన్నిహంగులు విధాతలో ఉన్నాయి
- చిత్ర దర్శక,నిర్మాతలు మణికంఠ రాజేంద్రబాబు,అప్పినపల్లి భాస్కరాచారి

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** విధాత సినిమా చూసే ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తు ఆస్వాదించడం జరుగుతుందని విధాత చిత్ర దర్శక నిర్మాతలు మణికంఠ రాజేంద్ర బాబు,డాక్టర్ అప్పిన నపల్లి భాస్కరాచారి పేర్కొన్నారు.మంగళవారం స్థానిక బెంగళూరు రోడ్డు జిఆర్టి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రచయిత అప్పలబట్ల సురేష్,నటుడు నాగభూషణంతో కలిసి వారు మాట్లాడుతూ ఈ దర్శకుడు ప్రతిభకు విధాత సినిమా అద్దం పడుతుందన్నారు.సమాజానికి మంచి సందేశం ఇచ్చే విధంగా అశ్లీలతకు అసభ్యకరమైన సంభాషణలకు అవకాశం లేకుండా కుటుంబ సమేతంగా అన్ని వయస్సులు వారు చక్కగా చూసి సంతోషపడే విధంగా ఈ చిత్రం ముందుకు సాగుతుందని తెలిపారు.మదనపల్లెకు చెందిన ఏబీసీ బ్యానరుపై నిర్మాత డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి కథానాయకుడిగా నిర్మించిన సినిమా మదనపల్లె నేపథ్యంలోని నటులను నటింపజేసి,ఇక్కడి ప్రదేశాలలో అత్యధికంగా షూటింగ్ జరుపుకోవడం జరిగిందని గుర్తుచేశారు.అంతేకాకుండా ముఖ్యమైన సన్నివేశాలను హైదరాబాదు, బెంగుళూరు, విశాఖ పట్నం ప్రాంతాలలో తీశామని,సెన్సార్ బోర్డు కూడా పది సంవత్సరాల వయసు పైబడిన,ప్రతి ఒక్కరు సినిమాను చూసే అవకాశం కల్పిస్తూ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగిందన్నారు.ఇందులో నవరసాలు ఉన్నాయని పాటలు,కథ,కథనం,కామెడీ ఇలా అన్ని అంశాలు ప్రేక్షక దేవుళ్లను ఆకట్టుకుంటు ఆ నందింపజేస్తాయిని తెలిపారు.గురువారం 5వ తేది ఏపి,తెలంగాణ రాష్ట్రాల్లో విడుదల చేయడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.ఈ చిత్రం ఘన విజయం సాధిస్తుందని పూర్తి విశ్వాసంతో విడుదల అవుతోందని తెలిపారు.చిత్ర రచయిత అప్పలబట్లసురేష్‌మాట్లాడుతూ ఈ చిత్రంలో సుమారు 40 మంది నటులు,15 మంది సాంకేతిక నిపుణులు పనిచేయడంతో పాటు,హైదరాబాదులో పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ చేసుకోవడం జరిగిందని వివరించారు.సినిమాను వీక్షించే ప్రతి ఒక్కరూ సంతృప్తితో సంతోషంగా బయటికి వస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.ప్రతి ఒక్కరూ సినిమాను చూసిఆశీర్వదించాలనికోరారు.నటుడు నాగభూషణం మాట్లాడుతూ ఈ సినిమాలో నటులు తమ నటనకు ప్రాణం పోసే విధంగా జీవించారని గుర్తుచేశారు.దర్శకుడు నటుల నుంచి తనకు కావాల్సిన విధంగా వారి నుండి రాబట్టుకోవడంలో విజయవంతం అయ్యారని పేర్కొన్నారు.కావున మదనపల్లెప్రజలు ఆంధ్రప్రదేశ్,తెలంగాణ ప్రేక్షకులు సినిమాను చూసి ఆదరించి విధాతను విజయవంతం చేయాలని ఆకాంక్షించారు.

# ప్రజలకు అసౌకర్యం కలిగించోద్దు

– సిఐ టి.నరసింహులు



**వేంపల్లె మేజర్ న్యూస్:** రోడ్డు విస్తరణ పనుల నిమిత్తం ప్రజలకు ఎలాంటి అసౌకర్యాన్ని కలిగించోద్దని వేంపల్లె సీఐ టి.నరసింహులు దుకాణదారులను సూచించారు.మంగళవారందుకాణాలవద్దఅక్రమాలను తొలగించారు. అలాగే ట్రాఫిక్ కీ అంతరాయం కల్పించే విధంగా తమ దుకాణల ముందు ఏవి కూడా పెట్టరాదని, ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు.రోడ్డుపనులనిమిత్తంప్రతిఒక్కరూసహకరి ంచాలని విజ్ఞప్తి చేశారు. వాహనదారులు తమ వాహనాలు ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేయరాదని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్, శక్తి యాప్ పై అవగాహన




**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక మైనారిటీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో సైబర్ క్రైమ్, శక్తి యాప్ తదితర వాటిపై మంగళవారం సిఐ టి.నరసింహులు అవగాహన కల్పించారు. మహిళలు, ఆడపిల్లల బధ్రతకు రూపొందించిన శక్తి యాప్ ఒక ఆయుధమన్నారు. శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకొని ఆపద సమయంలో పోలిస్ రక్షణ పొందవచ్చున్నారు. అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని లింక్ లను ఓపెన్ చేయకూడదన్నారు. ఆడపిల్లలు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరాలని, బాల్య వివాహాలు అరికట్టేందుకు కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ప్రతి ఒక్కరూ వీటిపై అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విధ్యార్థినిలు, సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి రాజంపేట పార్లమెంట్ రథసారధిగా సుగవాసి ప్రసాద్ బాబు

– నిరంజన్ నాని ఆధ్వర్యంలో ఘనసన్మానం

**మదనపల్లె టౌన్, మేజర్‌న్యూస్** : తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడిగా సుగవాసి ప్రసాద్ బాబు,ప్రధాన కార్యదర్శిగా పఠాన్ ఖాదర్ ఖాన్ మరియు నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం సోమవారం అట్టహాసంగా జరిగిన సంగతి విధితమే.అందులో భాగంగా టిడిపి యువనాయకులు నిరంజన్ నాని ఆధ్వర్యంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల మరియు పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్ కుమార్ రెడ్డిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ పట్ల సుగవాసి కుటుంబం వీర విధేయతను చాటుకుంటు ందన్నారు.మాజీ మంత్రి సుగవాసి పాలకొండ రాయుడు నుండి రాజకీయ వారసత్వాన్ని పుచ్చుకున్న ప్రసాద్ బాబు అనతి కాలంలోనే తెలుగుదేశం పార్టీలో బలమైన నేతగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపులో ఆయన క్రియాశీలక పాత్ర పోషించాలని కొనియాడారు.ఆయన సమర్థతను గుర్తించి పార్టీ అధిష్టానం రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించడం శుభపరిణామమన్నారు.ఆయన సారధ్యంలో రాజంపేట పార్లమెంటు పరిధిలో టిడిపి తిరుగులేని శక్తిగా తయారవుతుందని ఆయనధీమావ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు పూసా చంద్రమోహన్ రెడ్డి,ఆయుబ్ బాషా,జెస్వంత్ చౌదరి,ఈవూరి చంద్రబాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు.





# సీమ ఎత్తిపోతల వైయస్ జగన్ మానస పుత్రిక



- ఎత్తిపోతల పథకానికి చంద్రబాబు అడుగడుగునా అడ్డంకే
- రాయలసీమ లిఫ్టు పూర్తి అయితే రైతాంగం గుండెల్లో వైయస్ జగన్ శాశ్వతంగా నిలిచిపోతారు
- దీని సాధన కోసం వైఎస్ఆర్సిపి మహోద్యమం
- వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం నియోజకవర్గ పరిశీలకుడు రెడ్యం

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** రాయలసీమ ఎత్తిపోతల పథకం వైఎస్ఆర్సిపి చీఫ్, మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మానస పుత్రిక అని, తెలుగు గంగ, గాలేరు-నగరి, ఎస్ ఆర్ బిసి ఆయకట్టు రైతాంగం ప్రయోజనాలను పరిరక్షించేందుకు రాయలసీమ నెల్లూరు జిల్లాల దాహార్తిని తీర్చేందుకు వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో వైఎస్ జగన్ తలపెట్టిన రాయలసీమ వరప్రసాదశీ రాయలసీమ ఎత్తిపోతల అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి,కమలాపురం నియోజకవర్గ పరిశీలకుడు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి కొనియాడారు. దువ్వూరు మండలం, గుడిపాడు గ్రామంలోని వైఎస్ఆర్సిపి మండల నేత, మాజీ సర్పంచ్ తుమ్మల వెంకట కొండారెడ్డి స్వగృహంలో మంగళవారం రెడ్యం సుబ్బారెడ్డి విలేఖలతో మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం కృష్ణా బోర్డు అనుమతి లేకుండా, దిగువన నీటి అవసరాలు లేకున్నప్పటికీ శ్రీశైలం జలాశయం నుండి నీటిని ఎడాపెడా తరలిస్తూ ఎగువ నుంచి వరద ప్రారంభం కాగానే జూరాల, శ్రీశైలం నుంచి 800 అడగుల స్థాయి నుంచి రోజుకు 8 టీఎంసీల నీటిని తెలంగాణకు తరలిస్తుం దని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. శ్రీశైలం ప్రాజెక్టులో 841 అడుగులకు నీరు చేరుకోవడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని, శ్రీశైలంలో నీటి మట్టం 841 అడుగులకు చేరుకోక పోవడంతో నీటి కేటాయింపులు ఉన్నప్పటికి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా రాయలసీమ, నెల్లూరు జిల్లాలకు సాగునీరు,చెన్నైకి త్రాగునీరు అందించ లేని దుస్థితి నెలకొందని ఆయన ఆందోళన చెందారు. ఈ పరిస్థితుల్లో తెలు గంగ,గాలేరు-నగరి, ఎస్ ర్ బిసి ఆయకట్టు రైతాంగ ప్రయోజనాలు పరిరక్షించేందుకు,శ్రీశైల జలాశయంలో 800 అడుగుల నుంచి రోజుకు 3 టి.ఎంసిల నీటిని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా దిగువ కాలువలోకి ఎత్తిపోసేలా, రాయలసీమ రైతాంగాన్ని పరిరక్షించేందుకు వైయస్ జగన్ దృఢ సంకల్పంతో రాయలసీమ ఎత్తిపోతలపనులను చేపట్టారని ఆయన ప్రశంసించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కుదిరిన చీకటి ఒప్పందంలో రాయలసీమ ఎత్తిపోతలను చంద్రబాబు ఆపి వేయించిన విషయం తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా బట్ట బయలు అయిందన్నారు. శ్రీశైల జలాశయంలో 800 అడుగుల నుంచి రాయలసీమ ఎత్తిపోతల ద్వారా రోజుకు 3 టీ.ఎంసీల నీటిని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా దిగువకు ఎత్తిపోయడం ద్వారా తెలుగు గంగ ప్రాజెక్టు కింద వెలుగోడు,బ్రహ్మం సాగర్, సోమశిల, కండలేరు రిజర్వాయర్లు, ఎస్ ఆర్ బీసీ క్రింది గోరుకల్లు, అవుకు రిజర్వాయర్లు, గాలేరు నగరి క్రింద గండికోట, పైడిపాలెం, వామి కొండ, సర్వరాయ సాగర్ లను, గండికోట, సిబిఆర్ ఎత్తిపోతల ద్వారా చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లను సకాలంలో నింపి ఖరీఫ్‌తో పాటు రబి పంటలకు నీళ్లు అందించాలని వైయస్ జగన్ సంకల్పం సాకారం అయితేవైయస్‌జగన్ రాయలసీమ ప్రజల,రైతాంగశీ గుండెల్లో శాశ్వతంగా నిలిచి పోతారని స్పష్టంగా తెలిసిన చంద్రబాబు రాయలసీమ ఎత్తిపోతలను ఆపంచేందుకు రేవంత్ తో కుమ్మకై ఆపించారని ఇది మహాకుట్రఅనిఆయన విశదీకరించారు. రాయలసీమ ప్రాణప్రదమైన సీమ ఎత్తిపోతలను సాధించేందుకు వైయస్ జగన్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలను, ప్రజా సంఘాలను, రైతు సంఘాలను, రైతాంగాన్ని, ప్రజలను కలుపుకొని మహోద్యమాన్ని నిర్వహిస్తామని,ఎత్తిపోతలను సాధించి తీరుతామని, దీనికోసం ఏ త్యాగానికైనా సిద్ధమని రెడ్యం హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో వైఎస్ఆర్సిపి నేత, దువ్వూరు సింగల్ విండో మాజీ అధ్యక్షుడు తుమ్మల మస్తాన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నేతలు యర్రగుంట్ల నాగమోహన్ రెడ్డి, కమ్మర సుబ్బ నాచారి తదితరులు పాల్గొన్నారు .

# వసతి గృహాల పర్యవేక్షణ చేయడంలో డిప్యూటీ డైరెక్టర్ నిర్లక్ష్యం

- ప్రొద్దుటూరు హాస్టల్ విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ జరిపి హాస్టల్ వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి



**పొద్దుటూరు, మేజర్ న్యూస్:** జిల్లాలో సాంఘీక సంక్షేమ వసతి గృహాల పర్యవేక్షణ చేయడంలో డిప్యూటీ డైరెక్టర్ సరస్వతి అలసత్వం వహించడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రొద్దుటూరు హాస్టల్ విద్యార్థి మృతి పై సమగ్ర విచారణ జరిపి హాస్టల్ వార్డెన్ బ్రహ్మం ను సస్పెండ్ చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఎద్దు.రాహుల్ డిమాండ్ చేశారు. ప్రొద్దుటూరు లో మంగళవారం విలేఖరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ జిల్లా లో వరుస ఆత్మహత్యల వంటి సంఘటనలు,ప్రమాదాలు వంటివి ఎస్సీ సాంఘీక సంక్షేమ హాస్టల్ నందు జరుగుతున్నాయని దీనికి జిల్లా సాంఘీక సంక్షేమ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ సరస్వతి పర్యవేక్షణ లోపం,వార్డెన్ల పై అమిత ప్రేమ వంటివి చూపడంతో ఇవన్నీ జరుగుతున్నాయని అన్నారు.సంబంధిత హాస్టల్స్ లలో ప్రమాదాలు సంఘటనలు జరిగితే చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నదని అన్నారు. అలాగే ప్రొద్దుటూరు నడింపల్లి ఎస్సీ హాస్టల్ లో విద్యార్థి ఆత్మహత్య చేసుకునే పరిస్థితి లో ఉంటే సంబంధిత వార్డెన్ ప్రత్యేక శ్రద్ధ వంటి వి హాస్టల్ విద్యార్థుల పట్ల కనపడలేదు అన్నారు. వార్డెన్ నిర్లక్ష్యంస్పష్టంగాకనపడుతున్నాదిఅన్నారు. హాస్టల్స్ లలో నిత్యం మానసిక వైద్య నిపుణులతో విద్యార్థులను పరీక్షలు జరిపి కౌన్సిలింగ్ వంటివి ఇప్పించాలని అనరు.తక్షణమే సాంఘీక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సరస్వతి, హాస్టల్ వార్డెన్ బ్రహ్మం లను ఇద్దరిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.సమావేశంలో డివైఎఫ్ఐ ప్రొద్దుటూరు పట్టణ కార్యదర్శి విశ్వనాథ్ పాల్గొన్నారు.

# హాలీం ఉపవాస దీక్షకులకు ఆరోగ్య సంరక్షిని వంటిది



**పీలేరు మేజర్‌న్యూస్ :** ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో ఉపవాసం ఉండే వారికి హాలీం అనే ఘన పదార్థం ఆరోగ్య సంరక్షణ వంటిది ఇది హైదరాబాద్ నవాబులు తినే పుష్టికరమైన ఆహారం క్రమేని ఈ వంట విధానం హైదరాబాదులో ఉపవాసం ఉండే ధనికులు రాజమహల్ లో ఉండే వంటలు చేసే పని వారి నుంచి తెలుసుకున్నారు. హైదరాబాద్ హాలీం ప్రపంచంలోనే ప్రసిద్ధి ఇది క్రమేపి ఇతర ప్రాంతాలకు విస్తరించినది మదనపల్లిలో సుమారు పది సంవత్సరాలకు మునుపు నుంచి హలీమ్ ను తయారు చేస్తున్నారు. గత పది సంవత్సరాలుగా పీలేరులో హలీమ్ ను తయారు చేసి ఉపవాస దీక్షకులకు అమ్ముతున్నారు ప్రతి దినముఉపవాసంఉండేవారుప్రతిదినము తెల్లవారు జామున నాలుగు గంటలకే వారి వారి ఇళ్లలో వారి వారి స్తోమతను బట్టి భోజనాలు తయారు చేసుకుని ఐదు గంటల లోపే భోజనాలు చేసేసి నమాజ్‌కి వెళుతుంటారు ఈ ఉపవాసం పురుషులే కాకుండా మహిళలు కూడా ఉంటారు. సాయంత్రం 6గంటలకు ఉపవాసాన్ని విరమిస్తారు దాదాపు 13 గంటల పాటు కనీసం మంచి నీరు కూడా తాగకుండా ఉంటారు దీనినే సహేరీ ఇఫ్థియార్ సాయంత్రం అంటారు. అల్లాపై భరోసా ఉంచి స్త్రీ పురుషులు వారికి తగిన పనులు ,వ్యాపారాలు, ఉద్యోగాలు చేసుకుంటూ ఉంటారు. ఒక వ్యక్తి సుమారు 5 గంటల ఆహారం తీసుకోకుండా ఉంటే నిరసించిపోతారు శరీరంలో శక్తి తగ్గుతుంది. రోజుకు ఐదు పూటలా నమాజ్ కు వెళ్తారు హలీమ్ అనే పదార్థం తీసుకుంటే శరీరం లో కొంత శక్తిని ఇస్తుంది పొట్టేలు మేకపోతు మాంసంను చిన్న చిన్న ముక్కలు చేసి పెద్ద పెద్ద పాత్రలలో బాగా ఉడగబెడతారు బాగా ఉడికిన తర్వాత బెల్లం పాకం వల్లే ఆవు నెయ్యి, జీడిపప్పు కొత్తిమీర వేసి మళ్లీ బాగా ఉడకబెడతారు ఇదే తరహాలో కోడిమాంసంతో కూడా హాలీం తయారు చేస్తారు. ప్రస్తుతం నిత్యవసర సరుకుల ధరలు అధికంఅవ్వడంతోపొట్టేలుమాంసం200 గ్రాములు 200 రూపాయలు చొప్పున కోడి మాంసంతో చేసిన హాలీం 200 గ్రాములు 150 రూపాయలు చొప్పున అమ్ముతున్నారు. పీలేరుకు చెందిన యునస్అనే వ్యక్తి పీలేరు పంచాయతీ కార్యాలయం ఎదురుగా హలీమ్‌నుతయారు చేసి అమ్ముతున్నారు పీలేరులో కనీసం 60 శాతం ముస్లిం ఉండడంతో వారికోసం ఈ పుష్టికరమైన ఆహారాన్ని తయారు చేసే అమ్ముతున్నట్లు ఆయన తెలిపారు.

# వాల్మీకిపురం ధర్మపథంలో వైభవంగా శ్రీ సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం

- పౌర్ణమి పూజలందుకున్న కార్యసిద్ధి అభయాంజనేయస్వామి



**వాల్మీకిపురం,మేజర్‌న్యూస్ :** వాల్మీకిపురం పడమర పొలిమేరలోని ధర్మపథం వద్ద ఉన్న కార్యసిద్ధి అభయాంజనేయస్వామి దేవాలయం ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడింది.మంగళవారం పౌర్ణమి సందర్భంగా షిరిడీసాయి సాలిగ్రామ తిరునారాయణ ధార్మిక సేవా ట్రస్టు ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయంలో మూలవిరాట్టులకు అభిషేకాలు,అర్చనలు,తోమాలసేవలు నిర్వహించి భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచారు.అనంతరం సామూహిక సత్యనారాయణ వ్రతం, హోమాది కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు.అలంకార శోభతో వెలిగిపోయిన మండపంలో విశేషంగా సిద్ధం చేసిన కళ్యాణ వేదికపై శ్రీ వల్లీ దేవసేన సమేతంగా శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారిని అధిష్ఠింపజేసి, మంగళవాయిద్యాల నడుమ వేదపండితుల మంత్రోచ్చారణలతో కళ్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.భక్తజన సమూహం మధ్య సాగిన ఈ దివ్యోత్సవం అందరినీ భక్తిరసంలో ముంచెత్తింది.తరువాత ఆలయంలోని కార్యసిద్ధి అభయాంజనేయస్వామికి ఆకుపూజ,సింధూరపూజ,వడమాల సేవలునిర్వహించి పౌర్ణమి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీతోపాటుఅన్నదానకార్యక్రమంనిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో ట్రస్టు వ్యవస్థాపకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు,ఆలయ కమిటీ సభ్యులు,అనేక మంది భక్తులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# అంగన్వాడీ కార్యకర్తల అక్రమ అరెస్టులను ఖండిస్తూ నిరసన

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** అంగన్వాడీ వర్కర్ల, హెల్పర్ల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం విజయవాడలో 36 గంటలు నిరసన దీక్ష చేపడితే తెల్లవారుజామున అంగన్వాడీ కార్యకర్తలను అక్ర మంగా అరెస్టు చేయటం సమంజసం కాదని ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మంజుల , ఏఐటియుసి జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు వి గంగా సురేష్ లు అన్నారు. మంగళవారం ఎర్రగుంట్ల నాలుగు రోడ్ల కూడలిలో అక్రమ అరెస్టుకు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ 50 సంవత్సరాలుగా అంగన్వాడి వర్కర్స్ అండ్‌హెల్పర్స్‌చాలీచాలనిజీతాలతో పనిచేస్తున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడి వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం నెలకు 26వేలరూపాయలుఅందించాలని , ఖాళీగా ఉన్న అంగన్వాడి, వర్కర్స్ హెల్పర్స్ ,సూపర్వైజర్ ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరుతూ విజయ వాడలో 36 గంటల నిరసన దీక్ష చేపడితే 24 గంటలు గడవక ముందే తెల్లవారుజామున దుర్మార్గంగామహిళలనుఈడ్చుకుంటూ అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు అంగన్వాడీ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం నెలకు 26 వేల రూపా యలు అందించాలని, ఖాళీగా ఉన్న అంగన్వాడీ ఉపాధ్యాయులు సహాయకురాల ఉద్యోగాలు భర్తీ చేయాలని మినీ అంగన్వాడి లను మెయిన్ అంగన్వాడి కేంద్రాలుగా మార్చాలని కోరారు ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని లేని పక్షంలో ఉద్యమం తీవ్రతరంచేస్తామని తెలిపారు .ఈకార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.చాంద్ బాషా , ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకురాలు భారతి, రజిని పద్మావతి సునీత తదితరులు పాల్గొన్నారు .



# జేఎన్‌టీయూ పులివెందుల అసిస్టెంట్ ప్రొఫెసర్ మాలగొండ శివకుమార్‌కు డాక్టరేట్



పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ అనంతపురం (జేఎన్‌టీయూ) క్యాంపస్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న మాలగొండ శివకుమార్ డాక్టరేట్ పట్టా సాధించి విశిష్ట గుర్తింపు పొందారు. చెన్నైలోని వెల్ టెక్ రంగరాజన్ డా. సగుంతల =ఢణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారు ఆయనకు పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేశారు.

ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ) విభాగంలో "3ఐ ఐసీ డిజైన్‌లో నాయిస్ కప్లింగ్ ఎఫెక్ట్స్ తగ్గింపు" అనే సమకాలీన అంశంపై ఆయన పరిశోధన చేపట్టారు. హై ఫ్రీక్వెన్సీ అప్లికేషన్లలో ఉపయోగించే 3ఐ ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్లలో ఏర్పడే నాయిస్ కప్లింగ్ ప్రభావాలను లోతుగా విశ్లేషించి, వాటి తగ్గింపుకు ఆధునిక సాంకేతిక పద్ధతులను ప్రతిపాదించడం ఆయన పరిశోధనలో ముఖ్యాంశం. ఈ పరిశోధన ఫలితాలు భవిష్యత్తులో అధునాతన ఎలక్ట్రానిక్ పరికరాల రూపకల్పనకు, వేగవంతమైన మరియు స్థిరమైన కమ్యూనికేషన్ వ్యవస్థల అభివృద్ధికి దోహదపడనున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ పరిశోధనను ప్రొఫెసర్ జె. మోహన్‌రాజ్ పర్యవేక్షణలో క్రమశిక్షణతో పూర్తి చేశారు. పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో తన పరిశోధన పత్రాలను సమర్పించిన శివకుమార్, విద్యా రంగంలో ప్రతిభావంతుడిగా గుర్తింపు పొందారు. డాక్టరేట్ సాధించిన సందర్భంగా జేఎన్‌టీయూ పులివెందుల ప్రిన్సిపాల్, విభాగాధిపతులు, సహచర అధ్యాపకులు మరియు విద్యార్థులు ఆయనకు అభినందనలు తెలిపారు. కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు అందించారు. మాలగొండ శివకుమార్ సాధించిన ఈ విజయం జేఎన్‌టీయూ పులివెందుల విద్యా ప్రాంగణానికి గర్వకారణంగా నిలవడమే కాకుండా, యువ అధ్యాపకులకు ప్రేరణగా నిలుస్తోంది.

## పులివెందులలో ట్రాఫిక్ సిఐ స్పెషల్ డ్రైవ్




పులివెందుల మేజర్ న్యూస్: కడప జిల్లా యస్.పి నచికేత్ విశ్వనాథ్ ఆదేశాలతో, పులివెందుల డి.యస్. పి, మురళి నాయక్ ఉత్తర్వుల మేరకు స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఈ దినము పులివెందుల పట్టణము నందు ట్రాఫిక్ సీఐ హాజీవలి తన సిబ్బందితో కలసి మైనర్లు నడుపుచున్న వాహనాలను సీజ్ చేసి,వారి తల్లితండ్రుల సమక్షంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు సమావేశపరిచి వారందరికీ కౌన్సెలింగ్ నిర్వహించడమైనది. అదేవిధముగా మైనర్లకు బైకులు ఇవ్వటము వలన మైనర్లతో పాటు వారి సంరక్షకులపైన మరియు సంభందిత వాహన యజమానులపై చట్టపరంగా తీసుకొను చర్యల గురించి వారికి హెచ్చరించడమైనది. హెల్మెట్ లేకుండా బైకులునడుపుట వలన, రాష్ డ్రైవింగ్, మద్యము సేవించి వాహనాలు నడుపుట వలన, ట్రిపుల్ రైడింగ్ వలన నూతనముగా అమలులోకి వచ్చిన చట్టాల గురించి వివరించడమైనది.

## ఇస్కాన్ ఆధ్వర్యంలో ఘనంగా గౌర పౌర్ణమి మహోత్సవం

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: స్థానిక కొర్రపాడు రోడ్డు లోని త్రీ టౌన్ పోలీసు స్టేషను సమీపంలో రిలయన్స్ మార్ట్ వద్ద ఇస్కాన్ మందిరం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో గౌర పౌర్ణమి మహోత్సవం నిర్వహించారు. రాత్రి 7 గంటలకు శ్రీకృష్ణ, బలరామ విగ్రహాలకు విశేష అభిషేకాలు, అర్చనలు చేసి ప్రత్యేకంగా రంగురంగుల పూలతో మహా అభిషేకం



నిర్వహించారు. భజన, హరినామ సంకీర్తనలు చేశారు. దేవతా మూర్తులను దర్శించుకున్న భక్తులకు వెన్నలడ్డూలను ప్రసాదంగా పంపిణీ చేశారు. అలాగే చంద్ర గ్రహణానంతరం రాత్రి 6.50 గంటలకు సంపూర్ణ అన్నప్రసాద వితరణ ప్రారంభించారు. ఇస్కాన్ ప్రతినిధులు భగవద్గీత గొప్పతనాన్ని వివరించి, దీనిని చదవడం వల్ల మంచి చెడుల విచక్షణ జ్ఞానం తెలుస్తుందన్నారు. ఈ సందర్భంగా 30వేల మందికిపైగా భక్తులకు అన్నప్ర సాదం ఏర్పాటు చేశారు. చిన్నారులు ప్రదర్శించిన నాటకం అందరిని ఆకట్టుకుంది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# జనసేన సభ్యత్వ నమోదు మహాయజ్ఞం శిబిరం ప్రారంభం

## – హాజరైన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి,ఏపీఐఐసీ డైరెక్టర్ మైఫోర్స్ మహేష్

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పట్టణంలోని వారపు సంత సంతపేటలో మంగళవారం జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఏపీఐఐసీ డైరెక్టర్ మైఫోర్స్ మహేష్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిటిడి కళ్యాణ మండపం ముందు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు చేసుకుని వీలుగా జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు మహా యజ్ఞం శిబిరాలు ఏర్పాటు చేయడమైంది. ఈ శిబిరం సాయంత్రం 6 గంటల వరకు ఇక్కడ కొనసాగుతుందని,బుధవారం నీరుగట్టువారిపల్లి బస్టాండ్,గురువారం చిత్తూరు బస్టాండ్,శుక్రవారం సిటిఎంలో ఇలా ప్రతిరోజు నియోజకవర్గ వ్యాప్తంగా ఈ జనసేన పార్టీ క్రియాశీలకు సభ్యత్వ నమోదు శిబిరాలను ఏర్పాటు చేసి ప్రతి కుటుంబంలో ఒక జనసేన సభ్యుడు ఉండే విధంగా మావంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ కూడా రాష్ట్రం దేశం కోసం కృషి చేసే పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని బలోపేతం చేయడం కోసం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు చేసుకుని జనసేన పార్టీని బలోపేతం చేయాలన్నారు. తద్వారా రాష్ట్ర దేశ,అభివృద్ధిలో పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ తనవంతు కృషి చేస్తుందని,అందుకుగాను ప్రజలందరూ పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని బలపరుస్తూ జనసేన పార్టీ మెంబర్లుగా నమోదు చేసుకొని ఈ జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పెద్ద సంఖ్యలో మెంబర్లుగా చేరి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాల్సిందిగా కోరుతున్నామన్నారు. అలాగే రూ. 400 కట్టి జనసేన ఉద్యమ సభ్యులుగా చేరితే భారతదేశంలో గొప్ప సిద్ధాంతాలతో జాతీయ వాదంతో కుల,మత,ప్రాంత,భేదాలు లేని రాజకీయం చేసే జనసేన పార్టీ లాంటి గొప్ప పార్టీలో సభ్యులుగా గౌరవం పొందడంతో పాటు




వచ్చే రోజుల్లో పార్టీకి సంబంధించిన నియోజకవర్గ జిల్లా రాష్ట్రస్థాయి కమిటీలలో మీకు అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. అలాగే పవన్ కళ్యాణ్ కార్యకర్తలు అందరిని కుటుంబ సభ్యులుగా భావించడంలో భాగంగా ఏదైనా ప్రమాదం జరిగితే ప్రమాద బీమా కింద ఐదు లక్షల రూపాయలు ఆ కుటుంబానికి జనసేన పార్టీ తరఫున అందజేయడం జరుగుతుందన్నారు. కావున ప్రజలందరూ కూడా జనసేన పార్టీని గుండెల్లో పెట్టుకొని పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని బలపరిచేందుకు జనసేన పార్టీ సభ్యత్వ నమోదు తీసుకొని తమవంతు సహకారం అందించాలని,జనసేన క్రియాశీలకు సభ్యత్వ నమోదు మహాయజ్ఞ శిబిరాన్ని దిగ్విజయం చేయాల్సిందిగా కోరుకుంటున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు సందీప్ రెడ్డి,శోభారాణి,రమణారెడ్డి,రెడ్డి ప్రసాద్,జనసేన పార్టీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి వెంకట్,జనసేన పార్టీ యువ నాయకులు ఉదయ్,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కార్యకర్తల అక్రమ అరెస్టు సమంజసం కాదు : ఏఐటీయూసీ, సిపిఐ

## – అంగన్వాడి కార్యకర్తలకు కనీస వేతనం రూ.26 వేలు అందించాలి

కమలాపురం మేజర్ న్యూస్: అంగన్వాడీ వర్కర్ల, హెల్పర్ల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం విజయవాడలో 36 గంటలు నిరసన దీక్ష చేపడితే తెల్లవారుజామున అంగన్వాడీ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయటం సమంజసం కాదని ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మంజుల , సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జి. నాగేశ్వరరావులు అన్నారు.



అరెస్టులను ఖండిస్తూ కమలాపురం అంబేద్కర్ కూడలి వద్ద నిరసన తెలిపారు ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ చాలా సంవత్సరాలుగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . అంగన్వాడి వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు అందించాలని , ఖాళీగా ఉన్న అంగన్వాడి, వర్కర్స్ హెల్పర్స్ ,సూపర్వైజర్ ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరుతూ విజయవాడలో 36 గంటల నిరసన దీక్ష చేపడితే 24 గంటలు గడవక ముందే తెల్లవారుజామున దుర్మార్గంగా మహిళలను ఈడ్చుకుంటూ అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు . ఇప్పుడు పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఐఏఎస్ అధికారులు, పోలీసులు అందరూ కూడా అంగన్వాడి కేంద్రాలలో అంగన్వాడి కార్యకర్తల చేత గోరుముద్దలు తిన్నవారేనని అటువంటి వారిపై ప్రభుత్వం పోలీసులు దుర్మార్గంగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు . అంగన్వాడి కార్యకర్తలు గర్భవతులకు, బాలింతలకు ,పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించడం తోపాటు అనేక సేవలు అందిస్తున్నారు. అటువంటి అంగన్వాడీ కార్యకర్తలకు గౌరవ వేతనం పేరుతో వాళ్ళ శ్రమదోపిడి చేస్తున్నారన్నారు. గ్రాట్యుటీ అమలు చేస్తామని సంవత్సరం రోజుల కిందట ప్రభుత్వ ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ నేటికీ విధివిధానాలు రూపొందించలేదన్నారు. అంగన్వాడీ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు అందించాలని, ఖాళీగా ఉన్న అంగన్వాడీ ఉపాధ్యాయులు సహాయకురాల ఉద్యోగాలు భర్తీ చేయాలని మినీ అంగన్వాడి లను మెయిన్ అంగన్వాడి కేంద్రాలుగా మార్చాలని కోరారు ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని లేని పక్షంలో ఉద్యమం తీవ్రతరం చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమం లో సిపిఐ నియోజకవర్గ జి. నాగేశ్వరరావు ఏఐటియుసి ఏరియా అధ్యక్షులు జి. రాణి ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకురాలు అరుణ కుమారి, భవాని. మలేశ్వరి. సులోచన. సుబ్బరత్నామ, కిరణ్ కుమారి. తదితరులు పాల్గొన్నారు.

# పన్నుల వసూళ్లు వేగవంతం – గ్రామాభివృద్ధికి సహకరించాలి: ఎంపీడీఓ

చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ : మండలం పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రభుత్వం నిర్దేశించిన విధంగా టాక్స్ నాన్-టాక్స్ వసూళ్లు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావాలంటే పంచాయతీల ఆర్థిక వనరులు బలపడటం అత్యంత అవసరమని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది గృహ పన్ను, నీటి పన్ను, వ్యాపార లైసెన్స్ ఫీజులు మరియు ఇతర నాన్-టాక్స్ వసూళ్ల కోసం ఇంటింటికీ వెళ్లి వసూళ్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామవాసి తమకు విధించిన పన్నులను గడువులోగా చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, కాలువల శుభ్రత, మౌలిక వసతుల అభివృద్ధి వంటి పనులు పంచాయతీ ఆదాయంతోనే కొనసాగుతాయని స్పష్టం చేశారు. అలాగే గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు మరియు ఇతర ప్రజా ప్రతినిధులు పంచాయతీ సిబ్బందికి పూర్తి సహకారం అందించి వసూళ్లు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల సహకారంతో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు ఆర్థికంగా బలోపేతం చెంది అభివృద్ధి దిశగా ముందుకు సాగుతాయని ఎంపీడీఓ ఆశాభావం వ్యక్తం చేశారు.

# విద్యాశాఖ మంత్రిని మార్చమని చెప్పే హక్కు ఎవరికి లేదు

## – జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాదెండ్ల బాబ్జి



ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్: రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి మరియు విద్య పౌర గ్రంథాలయ శాఖ మంత్రి నారా లోకేష్ ను మార్చాలన్న గ్రంథాలయ సంస్థ పెన్షనర్ల సంఘం విజ్ఞప్తిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు విద్యాశాఖ మంత్రిని మార్చే హక్కు మనకు ఎవరికి లేదని రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థల ప్రధాన కార్యదర్శి నాదెండ్ల బాబ్జి పేర్కొన్నారు. మంగళవారం ఆయన ప్రముఖ దినపత్రికలలో ప్రచురితమైన విద్యాశాఖ మంత్రిని మార్చాలని విజ్ఞప్తి అనే పత్రికా ప్రకటనను తీవ్రంగా ఖండిస్తూ పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలోని గ్రంథాలయ సంస్థల అభివృద్ధికి మంత్రి నారా లోకేష్ విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగానే గత కొన్ని రోజుల క్రితం మానవ వనరుల అభివృద్ధి మరియు విద్య పౌర గ్రంథాలయ శాఖ మంత్రి చేతుల మీదుగా మంగళగిరిలో మోడల్ లైబ్రరీని ప్రారంభించారని తెలిపారు. త్వరలోనే ప్రపంచ స్థాయిలో ఉండే విధంగా అధునాతన నూతన రాష్ట్ర కేంద్ర గ్రంథాలయం ను నిర్మించడానికి ఉన్నత అధికారులతో సమావేశమై 100 కోట్ల రూపాయల పైబడి మొత్తాన్ని కేటాయించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా ప్రతి నియోజకవర్గంలో ఒక మోడల్ లైబ్రరీ ఏర్పాటు చేస్తామని మంత్రి నారా లోకే ష్ హామీ ఇచ్చారని తెలిపారు రోజువారి లైబ్రరీ సెస్ వసూలు కొరకు సంబంధిత అధికారులకు విద్యాశాఖ మంత్రి ఆదేశాలు జారీ చేశారని అన్నారు. దీంతో ప్రస్తుతం లైబ్రరీస్ నిధులు పెరగడం ఆరంభించాయని అన్నారు మార్చి తర్వాత పంచాయతీల నుండి రోజువారి ఆన్లైన్లో జిల్లా గ్రంథాలయ సంస్థ నిధులకు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు సంబంధిత అధికారుల ద్వారా సమాచారం ఉందన్నారు. వాస్తవంగా ఉద్యోగులకు పెన్షనర్లు కేటాయించవలసిన జీతాలు పెన్షన్ల కొరకు బడ్జెట్లో తక్కువ నిధులు కేటాయిస్తున్నారన్నారు ఏపీ రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం ఇప్పటికే బడ్జెట్ పెంపు విషయంపై విద్యామంత్రిని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ కోటేశ్వరరావును డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీ వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు ఉద్యోగులు కానీ పెన్షనర్లు గాని నిధుల గురించి మాట్లాడలే తప్ప విద్యామంత్రి నారా లోకేష్ ను తొలగించే హక్కు మనకు లేదని ఈ సందర్భంగా పెన్షనర్ల సంఘం కు తెలిపారు. విద్యామంత్రిని మార్చాలన్న విజ్ఞప్తిని వెంటనే వెనక్కు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# గంజాయి నిర్మూలనకు అరికట్టేందుకు వజ్ర ప్రహర్ కార్యక్రమం

రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : తిరుపతి జిల్లా పోలీసు అధికారి ఎల్. సుబ్బరాయుడు ఉత్తర్వుల మేరకు, రేణిగుంట డిఎస్పీ వై శ్రీనివాస్ రావు ఆదేశాల ప్రకారం, గంజాయి నిర్మూలనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ "వజ్ర ప్రహర్" కార్యక్రమంలో భాగంగా రైల్వే కోడూరు రూరల్ సీఐ శ్రీ శ్రీనివాసులు మరియు రైల్వే కోడూరు అర్బన్ సీఐ శ్రీ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో, ఓబులవారిపల్లి ఎస్సై పి. మహేష్, రైల్వే కోడూరు ఎస్సై ప్రసాద్ రెడ్డి మరియు రైల్వే కోడూరు రూరల్ సిబ్బంది కలిసి ఓబులవారిపల్లి మండలం మంగంపేట గ్రామంలోని 1వ మరియు 2వ వీధుల్లో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో ముఖ్యంగా గంజాయి అక్రమ రవాణా, నిల్వ మరియు వినియోగాన్ని అరికట్టడంపై ప్రత్యేక దృష్టి సారించి, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు మరియు గృహాలను సమగ్రంగా తనిఖీ చేయడం జరిగింది. గంజాయి వంటి మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేయడంతో పాటు సమాజంలో నేరాల పెరుగుదలకు కారణమవుతున్నందున, వాటి నిర్మూలనకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు.అదేవిధంగా, ప్రజలకు గంజాయి అమ్మకం, నిల్వ మరియు వినియోగం చట్టవిరుద్ధమని, అలాంటి కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అవగాహన కల్పించారు. గంజాయి సంబంధిత సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

అలాగే మహిళలపై నేరాలు, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధనలు మరియు దొంగతనాల నివారణపై కూడా అవగాహన కల్పించారు. జిల్లాలో గంజాయి నిర్మూలన మరియు శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నిరంతరం ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహిస్తుందని అధికారులు తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించి గంజాయి రహిత సమాజ నిర్మాణానికి తోడ్పడాలని కోరారు.



# పీఆర్సీకై దశల వారి పోరాటాలకి యూటీఎఫ్ పిలుపు

## – యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ జాబిర్ పిలుపు

మదనపల్లె,మేజర్ న్యూస్ : 12వ పీఆర్సీ నియమించకపోతే రాష్ట్ర సచివాలయాన్ని ముట్టడిస్తామని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ జాబిర్ తెలిపారు.మంగళవారం అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లెలోని యూటీఎఫ్ కార్యాలయంలో జరిగిన జిల్లా ఆఫీసు బేరర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూలై 2023 నుండి పీఆర్సీ అమలు చేయాల్సి ఉన్నప్పటికీ కనీసం పిఆర్సి చైర్మన్ను ఇప్పటికీ నియమించకపోవడాన్ని తీవ్రంగా విమర్శించారు.ఎన్నికల వాగ్దానంలో భాగంగా పిఆర్సి కమిషన్ నియమిస్తానని హామీ ఇచ్చి మర్చిపోవడం ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల పాలకుల చిత్తశుద్ధి ఏ పాటిదో తేటతెల్లమయిందని వాపోయారు.బడ్జెట్లో కూడా పీఆర్సీ,డీఏ బకాయిలపై ప్రస్తావన లేకపోవడం విచారకరమన్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా మార్చి 24న నియోజకవర్గస్థాయిలో నిరాహారదీక్షలు,ఏప్రిల్ 1,2న జిల్లా కలెక్టరేట్ల వద్ద రిలే నిరాహార దీక్షలు,ఏప్రిల్ 15 నుండి 19 వరకు విజయవాడలో రాష్ట్రస్థాయి నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు.అప్పటికీ స్పందన రాకపోతే ఏప్రిల్ 28న వేలాది మంది ఉద్యోగులతో ఛలో సెక్రటేరియట్ కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.పిఆర్సి మరియు పెండింగ్



బకాయిల కొరకు యుటిఎఫ్ చేపట్టిన దశల వారి పోరాటానికి ఉద్యోగ ఉపాధ్యాయులు మద్దతుగా పెద్ద సంఖ్యలో హాజరవ్వాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.హేమలత,జిల్లా సహాధ్యక్షులు రవి ప్రకాష్,జిల్లా కోశాధికారి భాస్కర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు పురం వెంకటరమణ, ఆదినారాయణ, ఆనందరెడ్డి,మహదేవయ్య,అక్రమ బాషా,దావుద్దీన్,విజయ్ కుమార్, ఆడిట్ కమిటీ జిల్లా కన్వీనర్ సుధాకర్ నాయుడు,మున్సిపల్ సబ్ కమిటీ కన్వీనర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో అంగన్వాడి మహిళల అక్రమ అరెస్టులు పోలీసుల దౌర్జన్యానికి, నిర్బంధానికి సిఐటియు నిరసన

రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ : విజయవాడ ధర్నా చౌక్ లో తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం అంగన్వాడీలు రెండో తేదీ నుండి, నిరవధిక ధర్నాను చేపట్టారు. సోమవారం తెల్లవారుజామున పోలీస్ బలగాలు హుటాహుటిన నిద్రలో ఉన్న అంగన్వాడీలపై దాడి చేసి టెంట్లు పీకి గుండుసూదులతో గుచ్చి మహిళలని చూడకుండా, అక్రమంగా అరెస్టు చెయ్యడాన్ని ఖండిస్తూ తిరుపతి జిల్లా రైల్వేకోడూరులో సిఐటియు ఆధ్వర్యంలో ఐసిడిఎస్, ప్రాజెక్టు నుంచి, గాంధీ విగ్రహం వరకు, భారీ ర్యాలీ నిర్వహించి, మానవహారంగా ఏర్పడి, రాస్తారోకో నిర్వహించారు. ట్రాఫిక్ పూర్తిగా స్తంభించబోయింది, అర్ధగంట తర్వాత, ఎస్సై, పోలీసులు వచ్చి, సిఐటియు నాయకుల్ని అరెస్టు చేస్తుంటే, అంగన్వాడి మహిళలు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగనవాడీలకు ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం జీతాలు పెంచుతామని సమస్యలు పరిష్కారం చేస్తామనే హామీ మేరకు అనేక సందర్భంలో అధికారులకు నాయకులకు సమస్యలు పరిష్కారం జీతాలు పెంచాలని వినతి పత్రాలు ఇచ్చారన్నారు. గత ప్రభుత్వంలో



42 రోజుల సమ్మె సందర్భంగా అప్పటి మినిస్టర్స్, ప్రభుత్వ అధికారులు, జూన్లో వేతనాలు పెంచుతామని, రాత మూలకంగా అగ్రిమెంట్ ఇచ్చారన్నారు. దాన్ని ఏ ప్రభుత్వమైనా అమలు చేయాల్సింది అన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు, లోకేష్, పవన్ కళ్యాణ్, తాము అధికారంలోకి వస్తానే, కనీస వేతనం పెంచు తామని హామీ ఇచ్చారన్నారు. కుప్పంలో స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, అంగన్వాడీల దీక్షా శిబిరానికి వచ్చి, తమ ప్రభుత్వం వస్తేనే వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రెండు సంవత్సరాలైనా వేతనాల పెంచకపోవడం, బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా పెంచక పోవడం, ఆందోళన చెందిన అంగన్వాడీలు, ఇచ్చిన హామీని అమలు చేయమని మాత్రమే అడుగుతున్నారని తెలిపారు. శాంతియుతం గా, రెండు రోజులు పరిమిషన్తో, ధర్నా చౌక్ లో ధర్నా నిర్వహిస్తుంటే, తెల్లవారుజామున, ప్రభుత్వ ఆదేశాలతో, పోలీసులు, అంగన్వాడి మహిళలను అక్రమంగా, అరెస్టు చేయడం, దుర్మార్గం అన్నారు.ఆ దాడిలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సిఐటియు నాయకురాలు బేబీ రాణి చెయ్యి విరగడం, పోలీసుల దౌర్జన్యం దమనకండకు నిదర్శనం అన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, తక్షణం అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని, అంగన్వాడీల కనీస వేతనం అమలు చేసి, ఎన్నికల వాగ్దానం నిలబెట్టు కోవాలన్నారు. లేకుంటే గత ప్రభుత్వం లాగా తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# నేడు విద్యుత్ అంతరాయం

లింగాల మేజర్ న్యూస్:– లింగాల మండల పరిధిలోని 33 కేవి చిన్నకుడాల ఫీడర్‌లో రేపు అనగా మార్చి 4వ తేదీ బుధవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మెయింటెనెన్స్ పనులు చేపట్టనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.ఈ పనుల కారణంగా చిన్నకుడాల, తేర్నాంపల్లి మరియు దొండ్లవాగు సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేయబడుతుందని వెల్లడించారు. ముఖ్యంగా ఈ ప్రాంతాలకు చెందిన రైతులు ముందస్తుగా తగిన ఏర్పాట్లు చేసుకుని సహకరించాలని లింగాల విద్యుత్ ఏఈ రమేష్ బాబు,తెలిపారు.

# చిన్నపిల్లలకు బైకులు ఇస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు

పులివెందుల మేజర్ న్యూస్: చిన్నపిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులపై కేసు నమోదు చేయాల్సి వస్తుందని ట్రాఫిక్ సిఐ హాజీవలి అన్నారు. మంగళవారం సాయంత్రం పులివెందుల పట్టణంలోని పూలంగల్ల సర్కిల్ వద్ద ఆయన వాహనాలు తనిఖీ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ లో భాగంగా మైనర్లు ద్విచక్ర వాహనాలు నడుపుతుండడం వల్ల ప్రమాదాలు



జరిగే అవకాశం ఉందన్నారు అందువల్ల మైనర్లు నడుపుతున్న వాహనాలను సీజ్ చేసి వారి తల్లిదండ్రుల సమక్షంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం పట్ల వాహనాలు ఇచ్చిన యజమానుల పైన కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు హెల్మెట్ లేకుండా బైక్ నడపడం వల్ల మద్యం సేవించి వాహనాలు నడపటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు నూతనంగా అమల్లోకి వచ్చిన చట్టాల గురించి అవగాహన కల్పించడం జరిగింది అన్నారు.




## కర్నూలు జిల్లా విద్యార్థి సంఘం నాయకుడు రఘునాధ్ పిఆర్ఎస్ వైఎఫ్‌లో చేరిక

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : ప్రగతిశీల రెవల్యూషనరీ విద్యార్థి యువజన సంఘం (పిఆర్ఎస్ వైఎఫ్) లోకి కర్నూలు జిల్లాకు చెందిన విద్యార్థి సంఘం నాయకుడు రఘునాధ్ ని కడప నగరంలోని పిఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం నాడు పిఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కన్నెలూరు శంకర్ సాదరంగా పిఆర్ఎస్ వైఎఫ్ లోకి ఆహ్వానించటం జరిగింది. ఈ సందర్భంగా పిఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కన్నెలూరు శంకర్ మాట్లాడుతూ.... రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి సమస్యలపైన కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యారంగ,యువత సమస్యల పరిష్కారం కోసం, రాజీ లేని పోరాటాలు చెయ్యాలని పిలుపునిచ్చారు.మన రాయలసీమ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాల పైన, ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను అమలు కోసం, మనకు రావాల్సిన వాటలపైన, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చెయ్యాల్సిన అవశ్యకత అవసరం ఉందని తెలిపారు.భవిష్యత్ లో మనమంతా కలిసి ఉద్యమాన్ని ఉదృతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర నాయకుడు ఓరుగంటి నాగేంద్రబాబు, పిఆర్ఎస్ వైఎఫ్ నగర కార్యదర్శి ప్రవీణ్ , వెంకట ప్రసాద్, సతీష్, కృష్ణ పాల్గోన్నారు.

## అంగన్వాడీల అక్రమ అరెస్టులను ఖండించండి



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు తమ సమస్యల పరిష్కారం కోరుతూ విజయవాడలో శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా దీక్షలను భగ్నం చేస్తూ అరెస్టులకు పాల్పడటం దారుణమని ఈ చర్యను భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ గా తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల లో అంగన్వాడీలకు అనేక రకాల హామీలు ఇచ్చారని అధికారంలోకి వచ్చిన తర్వాత హక్కుల కోసం న్యాయమైన డిమాండు కోసం ప్రభుత్వం తో మొరపెట్టుకుంటే స్పందించలేదని మా సమస్యలు పరిష్కరించాలని జిల్లా లలో రెండు రోజులు ధర్నా లు నిర్వహించి అప్పటికి పట్టించుకోలేదని విజయవాడలో దీక్షలు చేపడితే ప్రభుత్వం ఉద్యమం పై ఉక్కుపాదం మోపే విధంగా చర్యలు చేపట్టిందని అక్రమంగా విజయవాడకు రాకుండా అడ్డుకుందని అయినా వెళ్ళండి ప్రభుత్వ నిర్బంధాలను ఎదిరించి అంగన్వాడిలు విజయవాడకు వస్తె వారితో చర్చలు జరపకుండా అక్రమంగా అరెస్టులకు పాల్పడటం దారుణం అన్నారు.చంద్రబాబు నాయకుడికి గతంలో ఇదే అంగన్వాడీలను గుర్రాలతో తొక్కించాడని తర్వాత అంగన్వాడిలు ప్రభుత్వాన్నే మార్చేశారని అన్నారు.ఇప్పుడు అదే పరిస్థితి ఎదురవుతుందని అన్నారు. అంగన్వాడిలు గొంతెమ్మ కోర్కెలు కోరలేదన్నారు.తక్షణమే వారితో చర్చలు జరిపి న్యాయమైన సమస్యలు పరికరించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# టిటిడి ఛైర్మన్ పదవిని అపవిత్రం చేసిన బి.ఆర్. నాయుడు

## - మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్ : టిటిడి ఛైర్మన్ గా బి.ఆర్. నాయిడు అనర్హుడని ఆ పదవిని అపవిత్రం చేసారని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సోములవారిపల్లె పంచాయతీ పరిధిలోని ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ పవిత్ర ధార్మిక క్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ గా ఎవరైనా గతాన్ని వీడి భక్తి భావంతో, గౌరవంతో మెలగాలని, కానీ ప్రస్తుత టిటిడి చైర్మన్ బి.ఆర్.కె. నాయుడు ఛైర్మన్ అయిన నాటి నుండి అవకతవకలకు పాల్పడుతున్నారని, స్వామి వారి లడ్డూ ప్రసాదం అపవిత్రతకు గురైందని తొలుత మాట్లాడి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించారని, భక్తులకు అసౌకర్యం కల్పించారని విమర్శించారు. కాగా ఇటీవలే ఆయన రాసలీలల వీడియోలు బయటికి వచ్చాయని, అయినా ఆయన తన తప్పు ఒప్పుకోకుండా కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. స్నేహితుని భార్యను సోదరిగా చూసే సంస్కృతి మనదని, ఆ సంస్కృతికి భిన్నంగా వ్యవహరించడం తగునా అని ప్రశ్నించారు. ఆ వీడియోలో అశ్లీలత కనబడలేదని చెప్పడం మరి దారుణమన్నారు. 72 సంవత్సరాల



వయస్సులో ఇటువంటి చర్యలు బాధాకరమని వివరించారు. బి ఆర్ నాయుడు అంటే బూతు, రోత నాయుడు అని అభివర్ణించారు. టిటిడి చైర్మన్ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ లో వ్యాపారాలు గొప్పగా వున్నాయని చెప్పుకునే వారు టిటిడి చైర్మన్ పదవి ఎందుకు తీసుకున్నారన్నారు. భగవద్గీత లో ఏముందని మాట్లాడటం సరికాదని, బి ఆర్ గీత లో వాత్సాయన కామసూత్ర ధర్మాలుంటాయేమో అవి మాకు వద్దని, భగవద్గీతనే భారతీయ హిందువులకు ఆచరణీయమని వివరించారు. జగన్ ను భ్రష్టు పట్టిద్దామనుకొని, జగన్నాథుడితోనే పెట్టుకున్నారని, ఇప్పటికైనా బుద్ది వస్తే స్వామిని దర్శించుకుని తప్పు ఒప్పు కోవాలని సూచించారు. లేని పక్షంలో దేవదేవుని ఆగ్రహానికి గురికాక తప్పదు.

యువత చేస్తేనే తప్పని భావించే సమాజంలో ఆయన ఏడు పదుల వయస్సులో చేయడం భావ్యమా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా తెలుసుకొని బి ఆర్ నాయుడును పదవి నుండి తొలగించి, మరో మంచి వ్యక్తి కి ఆ పదవి అందించాలని స్పష్టం చేశారు.

# ఊటుకూరులో రోడ్డు భద్రతపై అవగాహన

చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ : ఊటుకూరు సర్కిల్ వద్ద మంగళవారం సాయంత్రం సి.కె దిన్నె సర్కిల్ ఇన్స్పెక్టర్ బాల మద్దిలేటి ఆధ్వర్యంలో వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నియమ నిబంధనలను వివరించి, ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కారు ప్రయాణికులు సీట్ బెల్ట్ ధరించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలిస్తామని స్పష్టం చేశారు. కంపెనీ ఫిట్టెడ్ సైలెన్సర్ల స్థానంలో అధిక శబ్దం చేసే ఇతర సైలెన్సర్లు అమర్చిన ద్విచక్ర వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. యువత ఓవర్ స్పీడ్, ర్యాష్ డ్రైవింగ్, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని చెప్పారు. డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వినియోగం అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. మద్యం




సేవించి వాహనాలు నడపకూడదని, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు ఆర్థికంగా, మానసికంగా తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటాయని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సహకరించాలని సి.ఐ బాల మద్దిలేటి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.